## ప్లాస్టిక్ వినియోగంతో ఆరోగ్య సమస్యలు




13 లో




# మనం

కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు



ఆదివారం | 21 |జూన్ | 2026 | పేజీలు: 18




# స్వచ్ఛ గ్రామాల కోసం ప్లాస్టిక్ పై యుద్ధం!

ఆపరేషన్ క్లీన్ స్వీప్‌తో ప్లాస్టిక్ రహిత గ్రామాల దిశగా అడుగులు

పరిశుభ్ర గ్రామాల కోసం ప్రజలందరి భాగస్వామ్యం అవసరం!

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే శ్రీరాంరాజగోపాల్

10 లో

పి.మీరాహుస్సేన్ ఖాన్

-విజయవాడ, మనంబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల థీమ్గా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని శనివారం జగ్గయ్యపేట మండలం ధర్మవరపుపాడు తండా గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) విశిష్ట అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పుగా మారిందన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నేల, నీరు, గాలి కలుషితమవుతున్నాయని, భవిష్యత్ తరాల ఆరోగ్యంపై కూడా దుష్ప్రభావం పడుతుందని తెలిపారు. ప్లాస్టిక్ రహిత గ్రామాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగాన్ని పూర్తిగా మానుకుని గుడ్డ సంచులను మాత్రమే వినియోగించాలని కలెక్టర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గుడ్డ సంచుల వినియోగాన్ని ఒక సామాజిక ఉద్యమంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.



# కరవు నేలపై ఆశల జలధార

11 లో

30 ఏళ్లు పూర్తి చేసుకున్న వెలిగొండ!

15 లక్షల మందికి పైగా ప్రజలకు తాగునీటి సౌకర్యం

బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



# రైతులకు కొండంత అండగా ప్రభుత్వం

మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

గొల్లపూడిలో 'అన్నదాత సుఖీభవ' నిధుల విడుదల

కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ

12 లో



# నీట్ పరీక్ష ప్రతి దశలోనూ అప్రమత్తంగా ఉండాలి

11 లో

ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలి

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వర్తించండి

నీట్ పరీక్ష నిర్వహణపై కలెక్టర్ లక్ష్మీశ టెలీ కాన్ఫరెన్స్



# సింగల్ యూస్ ప్లాస్టిక్ ప్రతి కుటుంబం భాగస్వాములు కావాలి

**▶▶ స్వచ్ఛ గ్రామాల కోసం ప్లాస్టిక్‌పై యుద్ధం**

**▶▶ ధర్మవరప్పాడు స్వచ్ఛంద -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే శ్రీరాంరాజగోపాల్**



జగ్గయ్యపేట జూన్ 20 మనం న్యూస్ః సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పుగా మారిందని ప్లాస్టిక్ రహిత గ్రామాల నిర్మాణానికి ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ లు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల థీమ్గా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని శనివారం జగ్గయ్యపేట మండలం ధర్మవరపుపాడు తండా గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పుగా మారిందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నేల, నీరు, గాలి కలుషితమవుతున్నాయని, భవిష్యత్ తరాల



ఆరోగ్యంపై కూడా దుష్ప్రభావం పడుతుందని తెలిపారు. ప్లాస్టిక్ రహిత గ్రామాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగాన్ని పూర్తిగా మానుకుని గుడ్డ సంచులను మాత్రమే వినియోగించాలని కలెక్టర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గుడ్డ సంచుల వినియోగాన్ని ఒక సామాజిక ఉద్యమంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ, గ్రామాల పరిశుభ్రతకు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రతి కుటుంబం భాగస్వాములు కావాలని కోరారు. గుడ్డ సంచుల వినియోగాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో గ్రామస్తులకు గుడ్డ సంచులను పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని అధికారులు సూచించారు. ఇంటి వద్దనే చెత్తను సక్రమంగా నిర్వహించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా స్వచ్ఛమైన గ్రామాల నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సీతామహాలక్ష్మి, రెవెన్యూ డివిజనల్ అధికారి జి. అనిల్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘువన్, మండల అధికారులు, గ్రామాధికారులు, గ్రామ నాయకులు, పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.




# పోలీస్ శాఖలో పూర్తిస్థాయి ప్రక్షాళన జరగాలి

**▶▶ మాజీ ఎమ్మెల్యే జేష్ఠ రమేష్**



మైలవరం జూన్ 20 మనం న్యూస్ : కులాలకు మతాలకు దూరంగా, చట్టాలకు అనుగుణంగా పని చేయాల్సిన పోలీసు వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిపోయింది. వ్యక్తులలో మంచి చెడులు ఉన్నట్లు ప్రతి వ్యవస్థలోనూ మంచి చెడులు ఉంటాయి. చట్టానికి వ్యతిరేకంగా ఎవరు పనిచేయరు. ఒకవేళ పనిచేసినా వారు ఎంతటి వారైనా చట్ట ప్రకారం శిక్షార్హులే. ఇటీవల కాలంలో అధికారంలో ఉన్న రాజకీయ నేతలు వారికి అనుగుణంగా పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రజలను, తమకు వ్యతిరేకులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు. చట్టాలను సైతం ఉల్లంఘిస్తు ఉన్న, పోలీసులను అడ్డం పెట్టుకొని రాజకీయ నేతలు అడ్డగోలు వ్యాపారాలు చేస్తున్నారు. ఆర్థికంగా బలపడుతున్నారు. స్మగ్లింగ్, గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాలు, అసాంఘిక కార్య కలాపాలు, పోలీసు, రాజకీయ నేతలకు సంబంధం లేకుండా జరగవనేది సత్యం. ఈ నేపథ్యంలో ఆర్థిక బలహీనతలు ఉన్నవారిని అడ్డం పెట్టుకుని రాజకీయ నేతలు వారితో డ్రగ్స్ వ్యాపారం చేపిస్తూ తమ అక్రమ, అసాంఘిక కార్య కలాపాలను యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఇదే అదనుగా భావించి మరికొందరు రాజకీయ నేతలకు, పోలీసులకు తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా డ్రగ్స్ వ్యాపారాన్ని కొనసాగిస్తూ సమాజాన్ని పెడత్రోవ పట్టిస్తున్నారు. దీనికి కారణం పోలీసు, రాజకీయ నేతలే. పోలీసు వ్యవస్థ భ్రష్టు పట్టిన నాడే సమాజంలో దోపిడీలు, దొంగతనాలు, హత్యలు, మానభంగాలు, లాకప్ డెత్ లు ఎక్కువ అవుతున్నాయి. దీనికి ఉదాహరణ ఇటీవల కాలంలో జరిగిన అనేక సంఘటనలు. అంతేకాక విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన లాకప్ డెత్ సంఘటన భ్రష్టుపట్టుకు పోయిన పోలీసు వ్యవస్థకు ఒక మచ్చుతునక. ఇది వాస్తవమా, అవాస్తవమా అనే విషయాన్ని కొద్దిసేపు పక్కన పెడితే సాయి కృష్ణ అనే రౌడీషీటర్ కి గంజాయి, మాదక ద్రవ్యాలు, మర్డర్ కేసులు, రేప్ కేసులు అతనిపై ఉండి ఉండొచ్చు. కానీ తప్పు చేసిన వాడిని శిక్షించేందుకు చట్టాలు ఉన్నాయి. పోలీసులే చట్టాన్ని చేతిలోకి తీసుకొని తమ ఇష్టానుసారంగా నిందితులపై థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మరి కొందరు పోలీసు అధికారులు ఏకంగా లాకప్ డెత్ లు చేస్తున్నారు. సాయి కృష్ణ ఆచూకీ నేటికీ ప్రభుత్వం చూపలేకపోతోంది. తమ కొడుకు నైనా తమకు అప్పగించండి, ఒకవేళ చంపేస్తే బూడిదైనా అప్పగించండి అనంటూ అతని తల్లి పెడుతున్న ఆక్రందన అరణ్య రోదనగానే మిగిలి పోతోంది. ఈ సంఘటనలో ప్రతిపక్షం వారి పాత్ర వారు పోషించి మా పని అయిపోయిందని చేతులు దులుపుకున్నారు. అధికారపక్షం మాత్రం సంబంధిత అధికారిపై కేసు నమోదు చేసి సస్పెండ్ చేసి విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారు. అసలు సమస్య ఎక్కడ ఉత్పన్నమైంది, ఎందుకు ఉత్పన్నమైంది అనే విషయాన్ని గుర్తించి దానిపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపించి సంబంధిత దోషిపై నిష్పక్షపాతంగా చర్యలు తీసుకోవడంతో పాటు బాధిత కుటుంబానికి శాశ్విత ప్రాతిపదికన భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతేగాక ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం కూడా ఉంది. కంచె చేను మేసిన చందంగా అధికార పార్టీ నేతలు, అధికారులు వారే తప్పులు చేస్తున్న కారణంగా ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతు ఉన్నాయి. పాలకులు చట్టాలను తయారు చేస్తూ ఆ చట్టాలను తమకు చుట్టాలుగా మార్చుకొని రక్షక భటులను భక్షక భటులుగా తయారు చేస్తూ ప్రజల మానప్రాణాలతో వారి జీవితాలతో చెలగాట మాడుతున్నారు. విచారణ పేరుతో కాలయాపన చేయటం వలన బాధిత కుటుంబాలకు వచ్చే ప్రయోజనాలు ఏమీ లేవు అనేది సుస్పష్టం. ప్రజలకు న్యాయం చేసే విధంగా మంచి అధికారులను నియ మించటంతో పాటు చట్టానికి అనుగుణంగా వారు చేస్తున్న పనులను స్వేచ్ఛగా చేసే అవకాశం వారికి కల్పించాలి. ఈ క్రమంలో ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైతే చట్టాలను సవరించాలి. చట్టాలను ప్రక్కన పెట్టి తమకు అనుకూలంగా ఉన్న పోలీసు అధికారులను ట్రాన్స్ఫర్ చేయించుకోవడం, డబ్బులు ఇచ్చిన అధికారులను వారు కోరుకున్న చోటకు బదిలీ చేయించడం నేటి రాజకీయ నేతలకు పరిపాటి అయింది. ప్రజల మానప్రాణాలకు రక్షణ కావాలన్నా, గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలనుండి యువత రక్షింప పడాలన్నా, ప్రతి సామాన్యుడికి చట్టం అందుబాటులో ఉండాలన్నా పోలీసు వ్యవస్థలో పూర్తిస్థాయి ప్రక్షాళన జరగాలి. అక్రమంగా సంపాదించిన డబ్బుతో ఓట్లను కొనుగోలు చేసి ప్రజాప్రతినిధి అయిన తర్వాత యదేచ్ఛగా అదే డబ్బుతో తమ అక్రమ సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుంటున్న రాజకీయ నేతల ఆగడాలకు కళ్లెం వేసే రోజు రావాలి. సమాజంలో జరుగుతున్న భూకబ్జాలు, మానభంగాలు, హత్యలు, దోపిడీలు, మాదక ద్రవ్యాల వ్యాపారం ఆగిపోవాలంటే నిజాయితీ గల పోలీసు అధికారులు రావాలి. ఇందుకు యువత, మహిళలలో చైతన్యం రావాలి. అన్ని వ్యవస్థలు అందరూ నేతలు సక్రమంగా ముందుకు సాగాలంటే ప్రధానమైన పోలీసు వ్యవస్థ సన్మార్గంలో నడవాలి. సమసమాజ స్థాపనకై యువత మహిళ నడుం బిగించాలి.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులతో 47 కుటుంబాలకు ఊరట



**▶▶ 14వ డివిజన్‌లో రూ.30 లక్షల ఆర్థిక సాయం పంపిణీ చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్**

విజయవాడ తూర్పు , జూన్ 20 (మనం న్యూస్)ః పేదల వైద్య అవసరాలకు అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా కూటమి ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తోందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. శనివారం తూర్పు పరిధిలోని 14వ డివిజన్ దర్శిపేటలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.30 లక్షల విలువైన చెక్కులను 47 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు వైద్య ఖర్చుల భారం వల్ల ఇబ్బందులు పడకుండా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తోందన్నారు. గత రెండు సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా రూ.5,200 కోట్లకు పైగా నిధులను సీఎంఆర్ఎఫ్ ద్వారా పంపిణీ చేసినట్లు తెలిపారు. తూర్పు నియోజకవర్గంలో కూడా నెలకు రెండుసార్లు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్నామని చెప్పారు.గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ వ్యవస్థ నిర్వీర్యమైందని, ప్రస్తుతం ప్రజలకు నేరుగా ఉపయోగపడే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఆరోగ్య సేవలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా వేలాది మంది పేదలకు చికిత్స అందుతోందన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు.రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పార్టీ డివిజన్ అధ్యక్షుడు కర్ణ రమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు వ్యక్తిగతంగా కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముమ్మనేని ప్రసాద్, గరికపాటి బద్రి, కర్ణ కోటేశ్వరరావు, యడ్లపల్లి నాగరాజు, నందిపాటి దేవానంద్, పోతంశెట్టి నాగేశ్వరరావు, పడాల గంగాధర్, నూతి శ్రీను, గద్దె రమేష్, పడమట సతీష్చంద్ర తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకువెళదాం



- జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్
- స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో అంగన్వాడి కేంద్రాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సందర్శించారు.
- బుద్ధ విహార్ పార్కులో రోడ్లను శుభ్రం చేసి చెత్త తొలగించి న ఎమ్మెల్యే రాజగోపాల్

జగ్గయ్యపేట జూన్ 20 మనం న్యూస్ః పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకువెళ్లాలని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ పిలుపు ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణంలోని 12వ వార్డు ధనం బోర్డు కాలనీలో ఉన్న 212వ అంగన్వాడి కేంద్రాన్ని శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సందర్శించారు. అలానే పట్టణంలోని బుద్ధ విహార్ పార్కు పరిసర ప్రాంతాలను మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘువేంద్ర ,అధికారులతో కలిసి శుభ్రం చేశారు. అంగన్వాడి కేంద్ర సందర్శనలో భాగంగా ఎమ్మెల్యే రాజగోపాల్ అంగన్వాడి కేంద్రంలోని వంటగది, వాష్ రూమ్లు, పరిసర ప్రాంతాలను పరిశీలించి పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణపై సిబ్బందికి సూచనలు చేశారు. చిన్నారులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వసతుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడి పిల్లలకు భోజనాలు ఏర్పాటు చేసే కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే స్వయంగా చిన్నారులకు భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేస్తూ వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. పిల్లలతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, పరిశుభ్రమైన అలవాట్లు పాటించడం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని అన్నారు. చిన్ననాటి నుంచే పిల్లల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అంగన్వాడి పిల్లలు, సిబ్బందికి పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్య పరిరక్షణ గురించి వివరించిన ఎమ్మెల్యే, తమ ఇళ్లు, పాఠశాలలు, పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుతామని, స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనకు సహకరిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘువేంద్ర , వార్డు కౌన్సిలర్ వేదలాపురి అలేఖ్య సైదా,అధికారులు, అంగన్వాడి సిబ్బంది, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

### బుద్ధ విహార్ పార్క్ పరిసరాలను శుభ్రం చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బుద్ధ పార్క్ ,వాకింగ్ ట్రాక్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘువేంద్ర, కౌన్సిల్ సభ్యులు అధికారులతో కలిసి ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. బుద్ధ విహార్ , వాకింగ్ ట్రాక్ ప్రాంతాలలో చెత్తను , కలుపు మొక్కలను తొలగించి పొదలను కత్తిరించారు. స్వయంగా పార్కు పరిసర ప్రాంతాలను ఊ డిచి చెత్తను ఎమ్మెల్యే రాజగోపాల్ ఎత్తి పారపోశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి పట్టణ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘువేంద్ర మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిరంతర చర్యలు చేపడుతున్నట్లు వివరించారు . పారిశుద్ధ్య కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు పది ఈ ఆటోలు, 20 పుష్ కార్డులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి వి వి డి ప్రసాద్ రావు, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ కౌన్సిల్ సభ్యులు కన్నెబోయిన రామలక్ష్మి ,గోట్టే నాగరాజు ,నేతలు దువ్వల రామకృష్ణ ,నూకల బాలకృష్ణ ,కోటగిరి సుధాకర్ మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



# కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సామినేని ఉదయభాను విమల భాను దంపతులు



జగ్గయ్యపేట జూన్ 20 మనం న్యూస్ః జగ్గయ్యపేట పట్టణ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్ బాబు జన్మదినం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను , వారి సతీమణి సామినేని విమల భాను లు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శనివారం సామినేని ఉదయభాను నివాసంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో ఖాదర్ బాబు చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఖాదర్ బాబు ఆయురారోగ్యాలతో, సుఖసం తోషాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ కౌన్సిల్ సభ్యులు కొలగాని రాము, పలువురు జనసేన పార్టీ నేతలు ప్రముఖులు పాల్గొన్నారు.

# పోలీసుల వేధింపులతో కాంతి కుమార్ ఆత్మహత్య దురదృష్టకరం

- జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

జగ్గయ్యపేట జూన్ 20 మనం న్యూస్ ః విజయవాడ కృష్ణలంక సిఐ నాగరాజు వేధింపులు తడలేక పేరు పోగు క్రాంతి కుమార్ ఆత్మహత్య ఘటన అత్యంత బాధాకరమని జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. పెనుగంచిప్రోలు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నిర్వహించిన మీడియా సమావేశంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ పేరుపోగు కాంతి కుమార్ ఆత్మహత్య ఘటన అత్యంత బాధాకరమని అన్నారు ఆత్మహత్యకు ముందు కాంతి కుమార్ విడుదల చేసిన సెల్ఫీ వీడియోలో చేసిన ఆరోపణలు రాష్ట్ర ప్రజలను కలవరపెడుతున్నాయని పేర్కొన్నారు. గాదే సాయి కృష్ణ లాకప్ డెత్ తో బయటపడుతున్న కృష్ణలంక పోలీస్ స్టేషన్ ఘటనలు రాష్ట్రాన్నే కలవర పెడుతున్నాయని అన్నారు. గాదే సాయి కృష్ణ మరణానికి ముందు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పేరు పోగు వెంకటేశ్వరరావు కుమారుడు క్రాంతి కుమార్ లాక్ అప్ డేత్ జరిగింది, ఈ ఘటన కూడా కృష్ణలంక పోలీస్ స్టేషన్లను పరిధిలోదే అన్నారు. సాయి కృష్ణ, క్రాంతి కుమార్ తప్పు చేస్తే క్రిమినల్ కాదో, అవునో న్యాయవ్యవస్థ నిర్ణయిస్తుందని సిఐ నాగరాజు వేధింపులు కారణంగానే క్రాంతి కుమార్ గుళికల మందు తాగి మరణించినాడు అనిఆరోపించారు. నెలరోజులుగా ఎంక్వయిరీ పేరుతో పోలీసులు వేధింపులకు గురిచేశారని, మానసికంగా తీవ్ర ఒత్తిడికి గురైన కారణంగానే ఈ ఘటన చోటుచేసుకున్నట్లు కుటుంబ సభ్యులు మరియు స్థానికులు చెబుతున్న విషయాలను ప్రభుత్వం సీరియస్గా తీసుకోవాలని డిమాండ్ చేశారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ జరుగుతోందని, నిజానిజాలు వెలుగులోకి రావాలంటే హైకోర్టు పర్యవేక్షణలో లేదా రిటైర్డ్ న్యాయమూర్తితో జ్యూడిషియల్ ఎంక్వయిరీ నిర్వహించాలని తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బాధితుడు తన సెల్ఫీ వీడియోలో పేర్కొన్న అంశాలపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీసు వ్యవస్థ ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత కలిగి ఉందని, అధికార దుర్వినియోగానికి పాల్పడితే ప్రజల విశ్వాసం దెబ్బతింటుందని పేర్కొన్నారు. కాంతి కుమార్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఈ ఘటనలో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తావులేకుండా పారదర్శక విచారణ జరగాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షుడు మార్కపూడి గాంధీ, గ్రామ పార్టీ అధ్యక్షులు గుడిమెట్ల శంకర్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, నాయకులు డేరంగుల శీను, చేని రాంబాబు, మెండెం రామారావు, మల్లెబోయిన సైదులు, నల్లబోతుల వెంకటేశ్, పింగళి నరసింహారెడ్డి, ధారా గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.




# గాదే సాయి కుటుంబానికి జనసేన అండగా నిలుస్తుంది



- త్వరితగతిన న్యాయం జరిగేలా చర్యలు
- గాదే సాయి కుటుంబాన్ని పరామర్శించిన ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను

జగ్గయ్యపేట జూన్ 20 మనం న్యూస్ః గాదే సాయి కుటుంబానికి జనసేన పార్టీ పూర్తిస్థాయి అండగా నిలబడుతుందని , న్యాయం త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు విజయవాడ కృష్ణలంకకు చెందిన గాదే సాయి కుటుంబ సభ్యులను ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను శనివారం పరామర్శించారు. నివాసానికి వెళ్లిన ఉదయభాను గాదే సాయి తల్లిని పరామర్శించారు కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ, గాదే సాయి కుటుంబానికి జరిగిన అన్యాయం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. వాస్తవాలు వెలుగులోకి తీసుకువచ్చి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ ఘటనను అత్యంత సీరియస్గా పరిగణిస్తున్నారని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గాదే సాయి కుటుంబానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ తరపున పూర్తి భరోసా కల్పిస్తున్నామని ఉదయభాను తెలిపారు. కుటుంబానికి ఎలాంటి అవసరం వచ్చినా జనసేన పార్టీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు మరియు గాదే సాయి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులను సత్కరించిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశ



జగ్గయ్యపేట జూన్ 20 మనం న్యూస్ : జగ్గయ్యపేట మండలం ధర్మవరపాడు తండాలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ లు ఐదుగురు పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. ధర్మవరప్పాడు లో నిర్వహించిన స్వచ్ఛంద-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో తడి చెత్త -పొడి చెత్త సమర్ధవంతంగా సేకరిస్తున్న ఐదుగురు పారిశుధ్య కార్మికులను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పచ్చని వాతావరణం నెలకొన్న గ్రామ సీమల్లో అదే స్థాయిలో పారిశుధ్యం కూడా ఉండాలని అందుకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## బహుళ విషయ విద్యే భవిష్యత్తు




▸▸ డబ్ల్యూపీఓ (గోవా)

గాంధీనగర్, జూన్ 20 మనం న్యూస్ : వేగంగా మారుతున్న సాంకేతిక ప్రపంచంలో విద్యార్థులను కేవలం తొలి ఉద్యోగానికి మాత్రమే కాకుండా, భవిష్యత్తుల్లో ఎదురయ్యే వృత్తి మార్పులకు సిద్ధం చేయాల్సిన అవసరం ఉందని డబ్ల్యూపీఓ (గోవా) ప్రతినిధులు డాక్టర్ రోహిణి బలేరావు, డాక్టర్ గణేష్ జాదవ్ పేర్కొన్నారు. శనివారం విజయవాడ బందరు రోడ్డులోని హోటల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 20న నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులతో ఉన్నత విద్య భవిష్యత్తుపై చర్చ జరిగిందన్నారు. బహుళ విషయ (ట్రాన్స్ డిసిప్లినరీ) విద్యా విధానం ద్వారా విశ్లేషణాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలు, మార్పులకు అనుగుణంగా వ్యవహరించే సామర్థ్యాన్ని పెంపొందిస్తున్నట్లు తెలిపారు. ఏఐ, సాంకేతిక మార్పుల నేపథ్యంలో జీవితకాల అభ్యాసం, బహుళ రంగాల పరిజ్ఞానం, నాయకత్వ లక్షణాలు భవిష్యత్తు విజయానికి కీలకమని పేర్కొన్నారు. ప్రస్తుతం డబ్ల్యూపీఓ (గోవా)లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (బి.టెక్), బ్యాచిలర్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ (ఆనర్స్), ఇంటిగ్రేటెడ్ ప్రొడక్ట్ డిజైన్లో బి.డిజైన్, కమ్యూనికేషన్ డిజైన్ బి. డిజైన్, సైకాలజీలో బి.ఎస్సి (ఆనర్స్) కోర్సులు అందుబాటులో ఉన్నాయని అన్నారు.

## శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ

గాంధీనగర్ జూన్ 20, జూన్ 20:(మనం న్యూస్):శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో శనివారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత ఆరు సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాత సాలికొమ్ము ప్రసాద్ రెడ్డి సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్, గద్దల ధనలక్ష్మి, దత్తి జ్యోతి, పబతి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## నందిగామలో నూతన ఫైర్ ఇంజన్ ప్రారంభం..

▸▸ ప్రజల భద్రతకు మరింత బలోపేతం

▸▸ ఇంకుడు గుంత ప్రారంభించి,పచ్చదనం కోసం మొక్కలు నాటిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ,జూన్20(మనం న్యూస్): నందిగామ పట్టణంలోని ముక్కపాటి కాలనీలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ కార్యాలయంలో నూతన ఫైర్ ఇంజన్ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర అధికారులు, మున్సిపల్ కమిషనర్ లోవరాజు, కూటమి నాయకులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణలో అగ్నిమాపక శాఖ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. నూతన ఫైర్ ఇంజన్ అందుబాటులోకి రావడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో మరింత వేగంగా సేవలు అందించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. అనంతరం కార్యాలయ ఆవరణలో ఇంకుడు గుంతను ప్రారంభించి మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.




## అనాసాగరం-హనుమంతపాలెం రహదారి పునర్నిర్మాణం పూర్తి



▸▸ రూ.1.48 కోట్లతో ఆధునిక రహదారి నిర్మాణం

▸▸ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ,జూన్20(మనం న్యూస్): నందిగామ మండలంలోని హనుమంతపాలెం గ్రామ పరిధిలో, జాతీయ రహదారి-9 (ఎన్‌హెచ్-9) వద్ద ఉన్న అనాసాగరం నుండి హనుమంతపాలెం వరకు 2.385 కిలోమీటర్ల మేర చేపట్టిన రహదారి పునర్నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. రూ.148 లక్షల అంచనా వ్యయంతో నాబార్డ్ గ్రాంటు ద్వారా ఈ అభివృద్ధి కార్యక్రమం అమలులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులతో కలిసి పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మెరుగైన రహదారి సౌకర్యాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. అనాసాగరం-హనుమంతపాలెం రహదారి పునర్నిర్మాణంతో స్థానిక ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, విద్యార్థులు, ఉద్యోగులు మరియు సాధారణ ప్రజల ప్రయాణాలకు ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్, అధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు మరియు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

## నాణ్యత విషయంలో రాజీ పడొద్దు

▸▸ అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ,జూన్20(మనం న్యూస్): నందిగామ పట్టణంలోని ముక్కపాటి కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రం (సెంటర్ నెం. 0614007)ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం కూటమి నేతలతో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో పిల్లల హాజరు పట్టిక, అంగన్వాడి నిర్వహణ, అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే పరిశీలించారు. చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహార వివరాలను అంగన్వాడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన ఆహారం నాణ్యంగా అందించాలని సూచించారు.అలాగే కేంద్ర పరిసర ప్రాంతాల పరిశుభ్రతను పరిశీలించిన తంగిరాల సౌమ్య చిన్నారుల ఆరోగ్యం దృష్ట్యా పరిశుభ్రమైన వాతావరణాన్ని ఎల్లప్పుడూ కొనసాగించాలని సిబ్బందికి సూచించారు. పిల్లలకు అందించే ప్రతి సేవలో నాణ్యత, పారదర్శకత పాటించాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ఫలాలు అర్హులైన ప్రతి చిన్నారికి చేరేలా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి, సంక్షేమంలో నూతన అధ్యాయం

- వైసీపీ అరాచక పాలనకు ముగింపు పలికి రాష్ట్రాన్ని పురోగతి బాటలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబు
- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ,జూన్20(మనం న్యూస్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నందిగామ పట్టణంలోని ఆర్ఎస్ గార్డెన్స్లో శుక్రవారం నిర్వహించిన మంచి ప్రభుత్వానికి రెండేళ్లు కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పోరుగండి నరసింహారావు, పరిశీలకులు తాళ్ల వెంకటేష్ యాదవ్తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిస్వార్థం, నిజాయితీ, పారదర్శకతతో కూడిన పాలన అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోందని అన్నారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసి, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విదేశీ పెట్టుబడులు, పారిశ్రామిక సంస్థల రాకతో ఆంధ్రప్రదేశ్కు కొత్త ఊపిరి లభిస్తోందన్నారు. హోంమంత్రి వంగలపూడి అనితపై వైసీపీ నేత గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, ఒక మహిళగా కష్టపడి ఎదిగిన నాయకురాలిపై వ్యక్తిగత విమర్శలు చేయడం బాధాకరమన్నారు. గుడివాడ అమర్నాథ్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

### నందిగామ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నందిగామ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు విశేష ప్రాధాన్యత ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం మరమ్మతులకు రూ.15 కోట్లు, నందిగామ వాటర్ పైలెట్ ప్రాజెక్టుకు రూ.106 కోట్లు, 100 పడకల ఆసుపత్రి అభివృద్ధికి నాబార్డ్ ద్వారా రూ.28.60 కోట్లు మంజూరు చేయించామని పేర్కొన్నారు.ఆసుపత్రిలో ఆధునిక ఎక్స్రే, డెంటల్, ఆపరేషన్ థియేటర్, కంటి పరీక్షల ల్యాబ్ల ఏర్పాటుకు రూ.3.5 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. కిడ్నీ బాధితుల కోసం డయాలసిస్ సెంటర్, 50 పడకల సమగ్ర ఆయుష్ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణం వంటి పలు ఆరోగ్య రంగ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు.రైతులు, పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : అన్నదాత సుఖీభవ పథకం కింద 30,216 మంది రైతులకు



మూడు విడతల్లో రూ.58.20 కోట్లకు పైగా నేరుగా వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. సామాజిక భద్రతా పింఛన్ల కింద ప్రతి నెల 37,438 మంది లబ్ధిదారులకు రూ.16.10 కోట్లకు పైగా అందజేస్తున్నామని చెప్పారు. రేపు అన్నదాత సుఖీభవ రెండో వార్షిక సంవత్సరంలో రైతులకు అందజేస్తున్నామని తెలియజేశారు. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ ద్వారా పేదలకు రూ.5కే టిఫిన్, భోజనం అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా 2,337 మంది లబ్ధిదారులకు రూ.16 కోట్ల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. గ్రామీణాభివృద్ధి, ఉపాధి కల్పనలో ముందంజ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.26 కోట్లతో సీసీ రోడ్లు నిర్మించామని, నందిగామ మున్సిపాలిటీలో రూ.8.5 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ముప్పాళ్ల గ్రామానికి ఉత్తమ గ్రామ పంచాయతీ కింద రూ.3 కోట్లు, గోకులం షెడ్ల నిర్మాణానికి రూ.6 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. మెగా డీఎస్సీ ద్వారా నియోజకవర్గానికి చెందిన 64 మంది నిరుద్యోగులు ఉపాధ్యాయులుగా నియమితులయ్యారని, నందిగామ శివాలయం అభివృద్ధికి సీజీఎఫ్ నిధుల ద్వారా రూ.1.30 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు.

### ప్రజల ఆశీస్సులతో అభివృద్ధి యాత్ర కొనసాగుతుంది

ప్రజల విశ్వాసమే తమ బలం అని, నందిగామ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల మద్దతు మరింత పెరుగుతోందని పేర్కొన్నారు.

# ఆంధ్రప్రదేశ్లో సెంచరీప్లై రూ.1,000 కోట్ల పెట్టుబడి

**గాంధీనగర్ జూన్ 20 మనం న్యూస్:** రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలపై విశ్వాసం వ్యక్తం చేస్తూ సెంచరీప్లై (ఇండియా) లిమిటెడ్ కడప జిల్లా బద్వేలులో రూ.1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో సమీకృత తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. 100 ఎకరాల విస్తీర్ణంలో నెలకొల్పిన ఈ ప్లాంట్ రాష్ట్రంలో సంస్థకు తొలి పెట్టుబడిగా నిలిచింది. కోల్కతాలో ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీసీ) నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్, ఆంధ్రప్రదేశ్ను పెట్టుబడిదారులకు అనువైన రాష్ట్రంగా అభివర్ణించారు. రాష్ట్ర అభివృద్ధికి 'వేగం, స్థిరత్వం, సేవ' అనే మూడు అంశాలే బలమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం పెట్టుబడిదారులతో కుదుర్చుకునే ప్రతి ఒప్పందాన్ని రాష్ట్ర ప్రాజెక్టుగానే భావించి పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. ఐసీసీ ఉపాధ్యక్షుడు, సెంచరీ ప్లైబోర్డ్స్ (ఇండియా) లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేశవ్ భజంకా మాట్లాడుతూ, నారా లోకేష్ ముందుచూపు, వ్యూహాత్మక ఆలోచనా విధానం పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో తమ సంస్థకు ఉజ్వల భవిష్యత్తు కనిపిస్తోందని తెలిపారు. బద్వేలు ప్లాంట్ ద్వారా సెంచరీప్లై మధ్యస్థ సాంద్రత కలిగిన ఫైబర్ బోర్డు (ఎండీఎఫ్) ఉత్పత్తి సామర్థ్యాన్ని రోజుకు 900 ఘన మీటర్ల నుంచి 1,900 ఘన మీటర్లకు పెంచుకుంది. ఈ యూనిట్ ద్వారా సుమారు 2,200 మందికి ఉపాధి లభిస్తోంది. ప్లాంట్కు అవసరమైన ముడి సరుకును స్థానిక రైతుల నుంచే కొనుగోలు చేస్తుండగా, రానున్న ఎనిమిదేళ్లలో 80 వేల ఎకరాల్లో ప్లైవుడ్ తయారీకి అవసరమైన చెట్ల సాగును ప్రోత్సహిస్తోంది. ఇప్పటికే వెయ్యి మంది రైతులు ఐదు వేల ఎకరాల్లో చెట్ల పెంపకానికి ముందుకు వచ్చినట్లు సంస్థ వెల్లడించింది.




# ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది

- 60 మంది లబ్ధిదారులకు రూ.22.22 లక్షల సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ
- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ,జూన్20(మనం న్యూస్):** నందిగామ పట్టణంలోని ఆర్ఎస్ గార్డెన్స్లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు 60 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.22 లక్షల 22 వేల 208 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త, విజయవాడ దుర్గగుడి ట్రస్ట్ బోర్డు సభ్యురాలు తంబళ్లపల్లి రమాదేవి, నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ పోరుగండి నరసింహారావు, నియోజకవర్గ పరిశీలకులు తాళ్ల వెంకటేష్ యాదవ్, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో తోడ్పాటునిస్తోందని అన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తూ, వారి ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వంపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా మరింత సేవాభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో వివిధ హోదాల చైర్మన్లు వైస్ చైర్మన్లు, రాష్ట్ర కార్పోరేషన్ల డైరెక్టర్లు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్లు,నీటి సంఘం అధ్యక్షులు, పలువురు కూటమి నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



## అర్బన్ మైనారిటీ ఉపాధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ హుస్సేన్ కు ఘన నివాళులు



- **కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం**
- **నూర్ భాషా డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా**

**గాంధీనగర్ జూన్ 20 మనం న్యూస్:** తెలుగుదేశం పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన ప్రతి కార్యకర్తను పార్టీ ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటుందని నూర్ బాషా డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా స్పష్టం చేశారు. ఇంతియాజ్ హుస్సేన్ పార్టీ పట్ల ఎంతో అభిమానం, నిబద్ధత కలిగిన కార్యకర్తగా వెలుగొందారని, ఇంతియాజ్ హుస్సేన్ మరణం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం అర్బన్ మైనారిటీ ఉపాధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ హుస్సేన్ ఐదవ వర్ధంతి కార్యక్రమం 35వ డివిజన్, బెజ్జోనిపేట, మసీదు సెంటర్లో సయ్యద్ ఫయాజ్ హుస్సేన్ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో నూర్ భాషా డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వర్, టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ ఫతావుల్లా, రాష్ట్ర మహిళా సెక్రటరీ ఆషా, పాల్గొని ఇంతియాజ్ హుస్సేన్ చిత్రపటానికి పూలవమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడుతూ ఇంతియాజ్ హుస్సేన్ పార్టీ పట్ల ఎంతో అభిమానం, నిబద్ధత కలిగిన వ్యక్తని, ఆయన మరణం పార్టీకి తీరని లోటన్నారు. అకాల మరణం చెందిన కార్యకర్తల కుటుంబాలను తమ కుటుంబ సభ్యుల్లాగే ఆదుకుంటామని, వారికి ఏ కష్టం వచ్చినా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యకర్తలు లేకపోయినా వారి సేవలను స్మరించుకుంటూ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం పార్టీ సంప్రదాయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఉపాధ్యక్షులు కొట్టేటి హనుమంతరావు, దళిత సీనియర్ నాయకుడు పరిసపోగు రాజేష్, డివిజన్ ప్రెసిడెంట్ బూదాల నందకుమారి, మైనార్టీ నాయకులు షేక్ హబీబ్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ ఖాదర్ హుస్సేన్, మాజీ కార్పొరేటర్ పైడిమాల సుభాషిణి, టిడిపి నాయకులు అట్లూరి కొండ, దుర్గా, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర ఇరువురు దొంగల అరెస్ట్



- **340 గ్రాముల బంగారం,1లక్ష 50 వేలు నగదు రికవరీ**
- **డిసిపి లక్ష్మీనారాయణ**

**నందిగామ,జూన్20(మనం న్యూస్):** నందిగామలో సంచలనం సృష్టించిన భారీ బంగారు దొంగతనం చోరీ కేసును శోధించిన పోలీసులను విజయవాడ డీసీపీ లక్ష్మీనారాయణ అభినందించారు. వారికి రివార్డులను అందజేశారు ఇటీవల నందిగామలో జనసంచారం అత్యధికంగా ఉన్న రైతు పేటలో ఓ ప్రభుత్వ ఉద్యోగి ఇంట్లో జరిగిన భారీ చోరీ ని నందిగామ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఇరువురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 340 గ్రాముల బంగారం ఒక లక్ష 50 వేల రూపాయల నగదు రెండు సెల్ ఫోన్లు, హోండా యాక్టివా బైక్ ను స్వాధీనం చేసుకున్నట్లు విజయవాడ డిసిపి లక్ష్మీనారాయణ శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. నందిగామ ఏసిపి చలసాని శ్రీనివాసరావు తో కలిసి ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో చోరీ జరిగిన పట్టుకున్న విధివిధానాల గురించి వివరించారు. తెలంగాణకు చెందిన అంతరాష్ట్ర ముఠా కు చెందిన ఇరువులను అరెస్టు చేసి మీడియా ముందు ప్రవేశపెట్టారు వీరిపై పలు రాష్ట్రాల్లో 150 పైగా కేసులు నమోదు అయినట్లుగా తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లాకు చెందిన జై శంకర్ నాయక్, అజయ్ అనే ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను పట్టుకున్నట్లు వెల్లడించారు. ఇటీవల నందిగామ రైతు పేటలో ఎర్రం శెట్టి శ్రీనివాసరావు అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు అద్దె ఇంట్లో నివసిస్తూ నూతన గృహప్రవేశం చేసి నూతన గృహప్రవేశంలో రాత్రి బస చేసి మరుసటి రోజు ఉదయం అద్దె ఇంట్లో ఉన్న ప్రాంతానికి వచ్చి చూడగా ఇంట్లో ఉన్న విలువైన బంగారు వస్తువులు కొంత నగదు పోయినట్లుగా పోలీసులకు తెలిపారు. దానిపై స్థానిక పోలీసులు 5 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పలు ప్రాంతాలలో వారి కదలికలను పసికట్టి ఎట్టకేలకు ఇరువురును అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 340 గ్రాముల బంగారం 1,50,000 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వారిని నందిగామ కోర్టులో ప్రవేశ పెట్టుకున్నట్లు ఏసిపి తెలిపారు. ఈ కేసు శోధించుటలో స్థానిక పోలీస్ అధికారులు కనబరిచిన పరిజ్ఞానానికి వారిని ప్రత్యేకంగా అభినందించి వారికి రివార్డులు అందజేశారు. ఈ పాత్రికేయుల సమావేశంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ పి శ్రీనివాస్, ఎస్సులు మోహన్ రావు, సూర్యవంశీ, మహతి కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి

- **నందిగామ జనసేన పార్టీ నాయకులు**

**నందిగామ,జూన్20(మనం న్యూస్):** ఉపముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇంటూరి చిన్న మీద స్థానిక ఏసిపి కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగింది. అదేవిధంగా వైసీపీ నాయకులకి అందరికీ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే 2024లో చెప్పిన గుణపాటమే మళ్లీ చెప్తామని వారు వివరించడం జరిగింది. అదేవిధంగా 2019 నుంచి 2024 వరకు జరిగిన అరాచక పాలనను వారు కంటిన్యూ చేస్తూ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదు అని నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్షులు పేర్కొన్నారు. ఇంకొకసారి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే 2024 లో చెప్పిన గుణపాఠమే రాష్ట్ర ప్రజానీకం మళ్లీ మళ్లీ మీకు 2054 వరకు కొనసాగుతుందని అదేవిధంగా వైసీపీ నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి అని రాష్ట్రంలోనే 24వ స్థానంలో ఉన్న పంచాయతీరాజ్ శాఖని నెంబర్ వన్ స్థానంలో తీసుకువచ్చిన పవన్ కళ్యాణ్ మీద అవాకులు చవాకులు పేలితే స్థానిక జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు ఊరుకోబోమని హెచ్చరికలు జారీ చేశారు. దీనిని గుర్తు పెట్టుకొని ఈసారి మాట్లాడేటప్పుడు చాలా అప్రమత్తంగా సైదాంతిక పరంగా మాట్లాడాలని రాజకీయాలు సరైనవే కానీ రాజకీయాల్లో మాట్లాడే మాటలు దుర్భాషలాడకూడదని హెచ్చరిస్తూ ఇంటూరు చిన్నాకి ఏదైనా జరిగితే జనసేన పార్టీ ఇది బాధ్యత కాదు అని మరొక మారు వారు గుర్తు చేశారు. దీనిని బట్టి జనసేన పార్టీతో పెట్టుకోవడం ఎంతవరకు సమంజసము వైఎస్ఆర్సిపి నాయకులు ఆలోచించుకోవాలని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ పట్టణ అధ్యక్షులు తాటి శివకృష్ణ, నందిగామ మండల అధ్యక్షులు కుడుపుగంటి రాము, కంచికచర్ల మండలం అధ్యక్షులు నాయిని సతీష్, చందర్లపాడు మండల అధ్యక్షులు వడ్డల్లి సుధాకర్, వీరులపాడు మండలం అధ్యక్షులు బేతపూడి జయరాజు జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు సురా సత్యనారాయణ, దేవిరెడ్డి శ్రీనివాసరావు, ఎర్రబడి సురేష్, కరి హనుమంతరావు మరియు జన సైనికులు కమ్మంపాటి తిరుమలరావు, పల్లగిరి జయరాజు, తాటి ఓం సూర్యా, తాటి గోపి రాజా, రామిశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.




## ఘనంగా వెంకట్రామ్ జన్మదిన వేడుకలు



**కోడూరు,మనం న్యూస్ :**జనసేన పార్టీ యువ నాయకులు, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ తనయుడు మండలి వెంకట్రామ్ జన్మదిన వేడుకలను కోడూరు మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో కోడూరు ప్రధాన సెంటర్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును జనసేన పార్టీ నేతలు కట్ చేసి మండలి వెంకట్రామ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా భారీ బాణాసంచా కాల్చారు.మండల పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య, పార్టీ జిల్లా కార్యదర్శి కొండవీటి సునీత, కోడూరు పట్టణ అధ్యక్షులు కోట రాంబాబు, కోడూరు, లింగారెడ్డి పాలెం పి ఎస్ ఎస్ చైర్ పర్సన్ లు పూత బోయిన కరుణ్ కుమార్, కోట సుబ్బారావు, బచ్చు వెంకటేష్, మాజీ సర్పంచ్ కనకాల వెంకటేశ్వరరావు, కడవకొల్లు శ్రీనివాసరావు, సనక జగన్, కాగిత రామారావు, బచ్చు పూర్ణచంద్రరావు పరిశే వెంకటేశ్వరరావు తో పాటు పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాణదానంలో యశోద సరికొత్త చరిత్ర



- **దేశంలోనే తొలి 'ప్లాటినం' ఎక్మో కేంద్రంగా హైదరాబాద్ బ్రాంచ్**

**గాంధీనగర్, జూన్ 20 మనం న్యూస్:** హైదరాబాద్ నగర వైద్యరంగం మరో అద్భుతమైన అంతర్జాతీయ శిఖరాన్ని అధిరోహించిందని క్రిటికల్ కేర్ క్లినికల్ డైరెక్టర్ వెంకట్ రామన్ కోలా అన్నారు. శనివారం ఐలాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోగుల పాలిట సంజీవనిగా మారుతున్న స్థానిక హైటెక్ సిటీలోని యశోద ఆసుపత్రి, ఎక్స్ట్రాకార్పోరియల్ లైఫ్ సపోర్ట్ ఆర్గనైజేషన్ (ఎల్సో) నుంచి అత్యున్నత 'ప్లాటినం' పురస్కారాన్ని కైవసం చేసుకుంది. రోగుల భద్రత, అత్యుత్తమ వైద్య ప్రమాణాల పాటింపులో కనబరిచిన చిత్తశుద్ధికి దక్కిన ఈ అంతర్జాతీయ గుర్తింపుతో, భారతదేశంలోనే ప్లాటినం సర్టిఫికేట్ సాధించిన ఏకైక ఎక్మో కేంద్రంగా యశోద చరిత్ర సృష్టించిందని వెల్లడించారు. అత్యంత క్లిష్టమైన ఎక్మో చికిత్సలో ఆసుపత్రిలోని బహుళ విభాగాల వైద్య బృందం కనబరుస్తున్న అంకితభావానికి, అత్యున్నత నిబంధనల నిర్వహణకు ఈ అవార్డు ఒక సజీవ నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. ఈ అత్యాధునిక వైద్య కేంద్రంలో వీఏ, వీవీ, ఈసీపీఆర్ లాంటి అత్యంత సంక్లిష్టమైన సేవలతో పాటు బహుళ అవయవాలకు ప్రాణం పోసే వ్యవస్థ నిరంతరం అందుబాటులో ఉంచారు. నిపుణులైన ఇంటెన్సివిస్టులు, కార్డియోథొరాసిక్ సర్జన్లు, పెర్ఫ్యూషనిస్టులు, ప్రత్యేక ఐసీయూ నర్సింగ్ బృందం రోగులకు విశేష సేవలు అందిస్తోంది. కాలేయం, మూత్రపిండాలు, గుండె, ఊపిరితిత్తులు, ఎముక మజ్జ మార్పిడి తదితర శస్త్రచికిత్సల్లో ఈ ఆసుపత్రి ప్రపంచ స్థాయి కేంద్రాలతో పోటీపడుతూ సత్తా చాటుతోంది. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను దేశ, విదేశాల నుంచి అత్యంత వేగంగా, సురక్షితంగా తరలించేందుకు ప్రత్యేక ఎక్మో సదుపాయం కలిగిన ఎయిర్ అంబులెన్స్ సేవలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు వైద్యుడు మాధవ్ రెడ్డి వివరించారు. అత్యున్నత వైమానిక వైద్య సేవలను ఎక్మో సాంకేతికతతో అనుసంధానం చేయడం ద్వారా భారతీయ వైద్య విభాగంలో సరికొత్త రికార్డులు నమోదవుతున్నాయని పేర్కొన్నారు. ఈ అరుదైన విజయాన్ని పంచుకునేందుకు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో టీమ్ లీడర్ చంద్రశేఖర్, మార్కెటింగ్ ప్రతినిధి ఆర్ శ్యామ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యజ్ఞం బహిర్యాగం.... యజ్ఞాలు అన్యోన్య సహకారంతో జరగాలి



▶▶ లోక కళ్యాణం, లోక క్షేమం, పర్యావరణ సమతుల్యత కోసం జరిగే ఉత్కృష్ట అంశమే యజ్ఞ యాగాదులు

**వీరులపాడు జూన్ 20, మనం న్యూస్ :** ది. 18.6.2026 బుధవారం, ఉదయం, జుజ్జూరు గ్రామంలో యజ్ఞ క్షేత్రంలో ప్రథమ సాహస్ర సర్వపృష్ఠ మహా అగ్నిచయన యజ్ఞం పలు విశేషాలు, దీక్షలతో ప్రారంభమైంది.మామూలుగా యజ్ఞాలు ఐదు రోజులు పాటు జరుగుతాయి, కానీ ప్రస్తుత మహా అగ్ని చయన యజ్ఞం 12 రోజుల పాటు జరుగుతుంది .ఇది దైవ యజ్ఞం అని పండితులు ఎమ్. యజ్ఞనారాయణ తెలిపినారు. లోక కళ్యాణం, వసుధైక కుటుంబ లక్ష్యంగా ఈ మహా అగ్నిచయన యజ్ఞకర్త శ్రీ మద్దూరి వెంకట పూర్ణ కుటుంబ యజ్ఞ నారాయణ, శ్రీమతి ఉమామహేశ్వరి దంపతులు కఠినమైన యజ్ఞ సంకల్పం చేశారు. యజ్ఞ సంకల్పంచేసి,త్రైధాతవీయ అనే ఇష్టి కార్యక్రమం చేయడం ద్వారా ఈ యజ్ఞక్రతువు ప్రారంభమైంది.ఈ కార్యక్రమం యజ్ఞం లో కీలక ఘట్టం. ఎవరెవరు ఏ ఏ కార్యక్రమం నిర్వహించాలనె ఋత్విగ్వరణం అంటారు. మన నాలుగు వేదాలయిన యజుర్వేదం, సామవేదం, ఋగ్వేదం, అధర్వణ వేదం ల గణనాయకులను సోమ ప్రవాక నిర్ణయించి, ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్ళారు. మొత్తం 18 మందిని, నాలుగు వేద గణాలుగా విభజించి, వారి ద్వారా యజ్ఞ నిర్వాహణ సజావుగా జరిగేందుకు అన్ని మర్యాదలు పూర్తి చేశారు. ఆ తర్వాత వాయువ్య యాగం నిర్వహించి, వేదంలో చెప్పిన పద్ధతిలో ఇటుకలు (ఇష్టకలు) చేయడానికి అవసరమైన నియమాలు (ఇష్టకోపధానం ) చేశారు. త్రైధాతవీయ, వాయువ్యయాగం, ఋత్విగ్వరణం, మధుపర్కం మొదలైన వాటిని పూర్తిచేసి యజ్ఞ నిర్వహణకు, శిరో ముండనం చేసుకొని యజమాని కఠోర దీక్ష పూనారు. అటు తర్వాత ₹ఉఖా సంభరణం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. భూమి నుండి వచ్చే వేడి ద్వారా మట్టి పాత్ర వేడెక్కి, తద్వారా దానిపై ఉన్న ఊక నుండి అగ్ని జననం (నిప్పు రాజుకోవడం) కొంత కష్టతరమైన ఘట్టం. అలా జనించిన అగ్ని (నిప్పు) ను యజ్ఞ నిర్వహణలో ఉపయోగించడం కఠోరమైన ప్రక్రియ ఈ మహాఅగ్ని చయనా లో ప్రత్యేకత. సంకల్పం, ముహూర్త బలం, లోక క్షేమం వంటి నిస్వార్థ చింతనల వల్ల మాత్రమే ఇవి సాధ్యమవుతాయి. ఈ మహా అగ్నిచయన యజ్ఞం కు సోమ ప్రవాక గా శ్రీ విష్ణుభట్ల వంశీకృష్ణ శర్మ ప్రత్యేక శ్రద్ధతో నాలుగు వేదాల గణాధిపతులను నియమించారు. యజ్ఞం ఆద్వర్యులు గా కప్ప గంతుల రామలింగ ఘనాపాఠి, బ్రహ్మగా మద్దూరి వెంకట మాధవ సోమయాజి, ఆగ్నీధ్రుడు అంబటిపూడి విష్ణు శ్రోతి, హోత గా కప్పగంతుల పద్మనాభ శ్రోతి ఆర్త్విజ్యం తీసుకుని, పలు కార్యక్రమాలను వేదమంత్రాల పఠణం ద్వారా మొదలుపెట్టారు. ఈ



గణాధిపతులలో సామవేదులు శ్రీ రామశర్మ, సత్యనారాయణ శర్మ, విజయ దత్త శర్మ, ఎడవల్లి శివ, కుప్ప కుమార సోమయాజులు, మద్దూరి రవి , విశ్వజిత్ శర్మ, రాళ్లపల్లి పవన్ , మొదలగు వారు ఉన్నారు. యజ్ఞ నిర్వాహణకు ప్రజలందరి బాధ్యత, భాగస్వామ్యం అవసరం. అందుకు ఎంత ధన సహాయం చేశామన్నది కాదు, మన పాత్ర ఎంత ఉన్నదనేది యజ్ఞం అంతిమ లక్ష్యం. యజ్ఞంలో జనించే ఎనర్జీ సోర్స్ ద్వారా మనసు, శరీరం శాంత పడుతుంది. మానసిక శాంతికి మించిన ఆస్తి మరొకటి లేదనేది అతిశయం కాదు. ముఖ్య గమనిక: పలు రకాలైన సంకల్పలు , దీక్షలు, తీసుకున్న యజ్ఞ యజమాని, శనివారం సాయంత్రం విశేష అలంకారాలు చేసిన ఎడ్ల బండి పై యాగశాలలో ప్రవేశిస్తేస్థారు.అటుతర్వాత మహా అగ్ని చయన యాగం లో అగ్ని వేది నిర్మాణం మొదలైన కార్యక్రమం లు ఉంటాయి. ఈ కార్యక్రమం 12రోజులు పాటు జరుగుతుంది అని ఆఖరి రోజు 29వ తారీకు న భక్తులు వందలాదిగా పాల్గొంటారని పందితులు యజ్ఞనారాయణ తెలియపర్చినారు.

## గుడిమెట్లలో శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థాన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**గచందర్లపాడు,జూన్20(మనం న్యూస్):** చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామ శివారులో రూ.20 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించబడనున్న శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థాన నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలు, గ్రామ పెద్దలు, భక్తులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే ఈ దేవాలయం నిర్మాణం పూర్తయిన తర్వాత భక్తులకు మరింత సౌకర్యవంతంగా దర్శన అవకాశాలు కల్పించబడతాయని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను



పరిరక్షించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె తెలిపారు. దేవాలయాలు ప్రజల్లో భక్తి భావనతో పాటు సామాజిక ఐక్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో లాల్ బహదూర్ లెఫ్ట్ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కోటా వీరబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అల్లూరు లో వున్నా సంక్షేమ హాస్టల్ రేఓపెన్ చేయాలి

**వీరులపాడు జూన్ 20, మనం న్యూస్:** వీరులపాడు మండలం అల్లూరు గ్రామంలో ఉన్న సంక్షేమ హాస్టల్ రీఓపెన్ చేయాలి అని ఎస్ఎఫ్ఐ పిలుపునిచ్చారు. అల్లూరు గ్రామంలో ఉన్న సంక్షేమ హాస్టల్ ని ఎస్ఎఫ్ఐ నాయకులు శనివారం రోజున పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు గోపి నాయక్ మాట్లాడుతూ అల్లూరు గ్రామంలో సంక్షేమ హాస్టల్లో గతంలో 40మంది విద్యార్థులు ఉన్నారు, కానీ ఈ సంవత్సరం విద్య సంవత్సరం ప్రారంభం అయింది, కానీ అల్లూరు గ్రామంలో ఉన్న సంక్షేమ హాస్టల్ ఇంకా రీ ఓపెన్ చేయకపోవడం చాలామంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. పక్కన ఉన్న జడ్పీ హైస్కూలు గత సంవత్సరం జూనియర్ కాలేజీ గా కూడా ప్రమోట్ చేయడం జరిగింది సుమారు స్కూల్లో 1000 మంది పిల్లలు చదువుతున్నారు ప్రధానంగా ఆరు నుంచి ఇంటర్ వరకు అప్ గ్రేడ్ అయి ఉన్నందువలన హాస్టల్ లేకపోవడం వల్ల చాలామంది పిల్లలు డ్రాప్అవుట్ అయ్యే పరిస్థితి ఉంది, ఈ హాస్టల్లోనూ ఎక్కువమంది పిల్లలు ఎస్సీ, ఎస్టీ తరగతులకు చెందినవారే ప్రభుత్వం జోక్యం చేసుకొని హాస్టల్ ప్రారంభించి విద్యార్థులకు తగు న్యాయం చేయాలని విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు. హాస్టల్ సకాలంలో ప్రారంభించి మౌలిక సదుపాయాలు కల్పించాలని అక్కడున్నటువంటి ప్రహరీ గోడలు చుట్టూ ఉన్నటువంటి పరిసరాలను పరిశీలించి మరమ్మత్తులు చేయించి విద్యార్థులు చేర్చుకునే విధంగా అధికారులు ప్రయత్నం చేయాలని తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే కళ్యాణ్, చాట్ల రవి, నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాత సుఖీభవ సాయాన్ని రైతులకు అందజేసిన బొండా ఉమ



**విజయవాడ సెంట్రల్ జూన్ 20 (మనం న్యూస్):** రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలి విడత ఆర్థిక సహాయాన్ని శనివారం బీఆర్టీఎస్ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో రైతులకు చెక్కుల రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నాయని తెలిపారు. సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని 56 మంది రైతులకు రూ.3.92 లక్షల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. రైతుల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతు సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.గత ప్రభుత్వ హయాంలో రైతులు పథకాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం అర్హులైన రైతుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేస్తూ వారికి భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు. రైతు కష్టానికి తగిన గౌరవం కల్పించడంతో పాటు వ్యవసాయాన్ని లాభసాటి రంగంగా మార్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రాష్ట్రంలోని ప్రతి అర్హ రైతుకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని, రైతు సంక్షేమం విషయంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో 64వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు కె. రవికుమార్, పొన్నంగిరి శేషగిరిరావు, సాదం శ్రీనాద్, చిన్ని వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారి లక్ష్మీ తేజస్విని, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి దాసరి ఉదయశ్రీ, సెంట్రల్ మహిళా అధ్యక్షురాలు పైడి తులసి, బీజేపీ నాయకురాలు బొమ్మదేవర రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.




# మోదీ పాలనలో భారత్ ప్రపంచ శక్తిగా ఎదుగుతోంది

- మంత్రి సత్యకుమార్ యాదవ్
- 'భారత్ రైజింగ్ ఇన్ ది మోదీ ఎరా' పుస్తకావిష్కరణ సభలో మంత్రి

**విజయవాడ తూర్పు జూన్ 20 (మనం న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ప్రపంచ వేదికపై తన ప్రత్యేకతను చాటుకుంటోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. డాక్టర్ కిలారు దిలీప్ రచించిన 'భారత్ రైజింగ్ ఇన్ ది మోదీ ఎరా' పుస్తకాన్ని శనివారం విజయవాడలో జరిగిన సభలో మంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యామినీ శర్మతో పాటు పలువురు నాయకులు, మేధావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రచయిత డాక్టర్ కిలారు దిలీప్ మాట్లాడుతూ మోదీ సారథ్యంలో భారతదేశం సాధించిన అభివృద్ధి, పరివర్తన, ప్రపంచ స్థాయిలో పెరిగిన ప్రతిష్ఠను ప్రతిబింబించేలా ఈ పుస్తకాన్ని రచించినట్లు తెలిపారు. భారతదేశం వేల సంవత్సరాల చరిత్ర కలిగిన గొప్ప నాగరికత అని, తక్షశిల, నాలందా విశ్వవిద్యాలయాలు, వేదాలు, రామాయణం, మహాభారతం, యోగా వంటి అమూల్య వారసత్వాన్ని ప్రపంచానికి అందించిన దేశమని పేర్కొన్నారు. విదేశాల్లో భారతీయులు అత్యున్నత స్థానాలు అధిరోహిస్తుండగా, దేశంలోనూ అదే సామర్థ్యాన్ని అభివృద్ధికి వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు.స్వాతంత్ర్య సమరయోధులు, విప్లవ వీరుల త్యాగాలను యువత గుర్తుంచుకోవాలని, భగత్సింగ్ వంటి మహనీయుల దేశభక్తి భావం తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. తన ఆలోచనలు, అనుభవాలు, దేశభక్తి భావనలతో పాటు తండ్రిపై ఉన్న అభిమానాన్ని కూడా ఈ పుస్తకంలో ప్రతిబింబించానన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ గత 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, సంస్కరణలు, దేశాభివృద్ధికి తీసుకున్న నిర్ణయాలను ఈ పుస్తకంలో సమగ్రంగా వివరించారని ప్రశంసించారు. సుమారు 110 కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో రచయిత చేసిన కృషి అభినందనీయమన్నారు. సవాళ్లను అవకాశాలుగా మలుచుకుంటూ మోదీ దేశాన్ని ఆర్థికంగా బలోపేతం చేశారని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద కోట్లాది ఇళ్ల నిర్మాణం, ఆయుష్మాన్ భారత్ ద్వారా పేదలకు వైద్య భద్రత, జల్ జీవన్ మిషన్ ద్వారా తాగునీటి సరఫరా, స్వచ్ఛ భారత్ ద్వారా పారిశుద్ధ్య విప్లవం వంటి కార్యక్రమాలు దేశ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచాయని తెలిపారు. ప్రత్యక్ష నగదు బదిలీలు, డిజిటల్ చెల్లింపుల విస్తరణ, రైతు సంక్షేమ కార్యక్రమాలు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేశాయని చెప్పారు. గత 12 ఏళ్లలో అమలు చేసిన సంస్కరణల ఫలితంగా కోట్లాది మంది పేదరికం నుంచి బయటపడ్డారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ అగ్రస్థానానికి చేరే దిశగా వేగంగా అడుగులు వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. దేశాభివృద్ధి, ఆత్మగౌరవం, సమగ్ర సంక్షేమాన్ని ప్రతిబింబించేలా 'భారత్ రైజింగ్ ఇన్ ది మోదీ ఎరా' పుస్తకం రూపొందిందని ఆయన అభినందించారు.




## ఘనంగా జుజ్జురులో కూటమి ప్రభుత్వ అన్నదాత సుఖీభవ వేడుకలు



**వీరులపాడు జూన్ 20, మనం న్యూస్:** ఈ ఆర్థిక సంవత్సరం మొదటి విడుత 7000/- రూపాయలు రైతుల ఖాతా లో జమ కాబోతున్నట్లు నందిగామ ఏం. ఎల్. ఎ. తంగిరాల సౌమ్య శనివారం రోజున జుజ్జురు లో జరిగిన అన్నదాత సుఖీభవ కార్యక్రంలో వివరించినారు. పి. ఏం. కిసాన్ ద్వారా 2000/- రూపాయలు, ఎ. పి. గవర్నమెంట్ ద్వారా 5000/- రూపాయలు, మెత్తముగా 7000/- రూపాయలు అరుహులు అయిన రైతుల ఖాతాలో జమ కాబోతున్నట్లు తెలియచేసినారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేనప్పటికీ ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటూ సంసారంనికి ప్రతి రైతుకు 20000/- రూపాయలు జామసేస్తున్నాము అని, రైతులు కు ఈ కూటమి ప్రభుత్వం అండగా నిలబడుతుంది అని, అదేవిదంగా పంటలకు గిట్టుబాటు ధరలు ఇస్తున్నాము అని, మన రాష్ట్రము లోని 46,85,838 మంది రైతుల ఖాతా లో జమ అవ్వుతున్నట్లు వివరించిన్నారు. ఈ కార్యక్రమలో తెలుగుదేశం మండలం నాయకులు జనసేన బి. జె. పి. నాయకులు, కార్యకర్తలు, రైతులు అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పోరంకి వేద పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ

- మౌలిక వసతుల మెరుగుదల, గోశాల సుందరీకరణకు ఆదేశాలు
- ఈఓ శీనా నాయక్

**విజయవాడ, ఇంద్రకీలాద్రి జూన్ 20 (మనం న్యూస్):** ఇంద్రకీలాద్రి క్షేత్ర ఆధ్వర్యంలో పోరంకిలో నిర్వహిస్తున్న వేద పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం ఈవో శీనా నాయక్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన పోరంకి వేద పాఠశాలను సందర్శించి అక్కడి విద్యా కార్యక్రమాలు, మౌలిక వసతులు, గోశాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా వేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వేద పాఠశాలలో నిర్వహిస్తున్న తరగతుల తీరును పరిశీలించి విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు.పాఠశాల ఆవరణతో పాటు గోశాల పరిసరాలను పచ్చదనంతో నింపి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని ఈవో స్పష్టం చేశారు. గోశాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని, పరిశుభ్రత, పశుసంరక్షణ అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వేద పాఠశాల, గోశాల పరిపాలనను మరింత బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలపై అధికారులతో చర్చించారు. పోరంకి వేద పాఠశాలలో ఆధ్యాత్మిక, విద్యా కార్యక్రమాలను అత్యుత్తమ స్థాయిలో నిర్వహించేందుకు



దేవస్థానం కట్టుబడి ఉందని శీనా నాయక్ తెలిపారు. వేద సంప్రదాయాల పరిరక్షణతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో స్థానాచార్య శివప్రసాద్, ప్రధాన అర్చకులు శ్రీనివాస శాస్త్రి, వేద పాఠశాల అధ్యాపకులు, దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు



**తాడేపల్లి, జూన్ 20, మనం న్యూస్:** తాడేపల్లి లోని మంత్రి సవిత క్యాంపు కార్యాలయంలో నారా భువనేశ్వరి జన్మదినం సందర్భంగా మంత్రి సవిత కేక్ కట్ చేసి నారా భువనేశ్వరి బహుముఖ ప్రజ్ఞాశాలి, సామాజిక కార్యకర్త, పారిశ్రామిక వేత్త, ప్రజాస్వామ్య పరిరక్షకురాలిగా భువనేశ్వరి పాత్ర అద్వితీయం.నిజం గెలవాలి' పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి వైసీపీ అరాచక పాలనను అంతమొందించారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పాటులో భువనేశ్వరిది కీలక పాత్ర.భువనేశ్వరి జీవితం మహిళలకు ఎంతో స్ఫూర్తిదాయకం, భువనేశ్వరి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో జీవితాంతం జీవించాలని కోరు కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లు, వీరంకి వెంకట గురుమూర్తి, మల్లె ఈశ్వర రావు, పేరేపి ఈశ్వర్, బ్రహ్మం చౌదరి, రమణ, కేకే చౌదరి, టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెంట్రల్ అభివృద్ధి నివేదికను ప్రజలకు అందిస్తున్న బొండా ఉమా



**విజయవాడ సెంట్రల్ జూన్ 20( మనం న్యూస్)**సె ంట్రల్ నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు పారదర్శకంగా తెలియజేయాలనే లక్ష్యంతో రూపొందించిన 'విజన్ యాక్షన్ ప్లాన్ 2047' మే నెల ప్రత్యేక సంచికను ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరావు శుక్రవారం ఆవిష్కరించారు. బీఆర్టీఎస్ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మ్యాగజైన్ను విడుదల చేశారు. నియోజకవర్గంలో ప్రతి నెల చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు, ప్రభుత్వ పథకాల అమలు పురోగతి తదితర అంశాలను ఈ సంచికలో సమగ్రంగా పొందుపరిచినట్లు తెలిపారు. 2047 నాటికి సెంట్రల్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రూపొందించిన కార్యాచరణకు ఇది దర్పణంగా నిలుస్తుందన్నారు.పేద కుటుంబాల ఆర్థిక స్వావలంబన కోసం అమలు చేస్తున్న పి-4 (జీరో పావర్టీ) కార్యక్రమం ద్వారా అందిస్తున్న సహాయాలను కూడా ఇందులో వివరించినట్లు పేర్కొన్నారు. ప్రజల సహకారం, కార్యకర్తల అంకితభావం, యువ నాయకుల సేవాభావంతో విజన్-2047 లక్ష్యాలను తప్పకుండా సాధిస్తామన్నారు. ప్రజా సేవలకు వేదికగా, అభివృద్ధి కార్యక్రమాలకు దర్పణంగా, భవిష్యత్ కార్యాచరణకు మార్గదర్శిగా 'విజన్ యాక్షన్ ప్లాన్ 2047' మ్యాగజైన్ నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ఘంటా కృష్ణమోహన్, యంగ్ ప్రొఫెషనల్ వెంకట్, మాజీ కార్పొరేటర్ వీరమాచినేని లలిత, గొట్టుముక్కల వెంకీ, సజినీ, లావణ్య, యశస్విని తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట మున్సిపాలిటీలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలి



▸▸ జగ్గయ్యపేట మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజున్నిసా

జగ్గయ్యపేట జూన్ 20 మనం న్యూస్ః జగ్గయ్యపేట మున్సిపాలిటీలో గత కొంతకాలంగా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరుగుతున్నాయి అంటూ పలు మీడియాలలో కథనాలు వినిపిస్తున్నాయని వీటిపై సమగ్ర విచారణ చేసి కఠిన దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీ జున్నీసా కోరారు. జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ను శనివారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, నాయకులు దార్ల ప్రసన్నకుమార్, పిడమర్తి ప్రభువు, ఆదిమల్లపు అబ్రహం, శెట్టి బుల్లయ్య తదితర వైసిపి నేతలతో కలిసి వైస్ చైర్మన్ హఫీ జున్నీసా మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజున్నిసా మాట్లాడుతూ, గత కొంతకాలంగా జగ్గయ్యపేట మున్సిపాలిటీలో అవినీతి, అక్రమాలపై పలు మీడియా కథనాలు వెలువడుతున్నాయని తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో ఉండాల్సిన కీలక ఫైళ్లు అదృశ్యమవడం, అధికారుల వద్ద ఉండాల్సిన పత్రాలు కాంట్రాక్టర్ల వద్ద ఉండటం, కార్యాలయానికి సంబంధించిన సమాచారం ప్రైవేట్ వ్యక్తుల వద్ద ఉండటం వంటి అంశాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే, ఇటీవల పదవీ విరమణ చేసిన మున్సిపల్ కమిషనర్ వద్దకు కాంట్రాక్టర్లు ఫైళ్లు తీసుకెళ్లి అతని బెదిరించి, నిర్బంధించి పాత తేదీలతో సంతకాలు చేయించి దొంగ బిల్లులు సృష్టిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీలో అవినీతి పెరిగిందని, కాంట్రాక్టు పనులకు అధిక అంచనాలు వేసి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో జరిగిన అవినీతిపై తగిన ఆధారాలతో త్వరలోనే విజిలెన్స్ శాఖకు, అవినీతి నిరోధక శాఖకు , డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కు , మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ కు , జిల్లా కలెక్టర్లకు తగిన ఆధారాలతో తమ పార్టీ తరుపున ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. పనులు చేయకుండానే బిల్లులు చెల్లించడం, దొంగ బిల్లుల ద్వారా నిధుల దుర్వినియోగం, టెండర్ ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘన వంటి అంశాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఈ అవినీతిపై పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదని విమర్శించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించి, అవినీతికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా, ఇకపై మున్సిపాలిటీలో జరిగే ప్రతి బిల్లు, ప్రతి చెల్లింపు పూర్తి పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి రాజకీయ ఒత్తిడులకు లొంగకుండా ప్రజాధనాన్ని కాపాడే విధంగా వ్యవహరించాలని వైస్ చైర్మన్ విజ్ఞప్తి చేశారు.

## వెట్టి చాకిరి నిర్మూలనకు కార్మిక, రెవెన్యూ, పోలీస్ శాఖలు సమన్వయంతో పనిచేయాలి



▸▸ డీఆర్ఓ ఖాజావలి

గుంటూరు , జూన్ 20 (మనంప్రతినిధి)ః జిల్లాలో వెట్టి చాకిరి (బాండెడ్ లేబర్) నిర్మూలన మరియు పునరావాసం కోసం పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యు అధికారి ఎన్.ఎస్.కే.ఖాజావలి సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.శనివారం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యు అధికారి ఎన్.ఎస్.కే.ఖాజావలి అధ్యక్షతన బాండెడ్ లేబర్ విజిలెన్స్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ ఇటుక బట్టీలు, వ్యవసాయ క్షేత్రాలు, క్వారీలు, మిర్చి యార్డ్ లు , సినిమా హాల్స్ లో కార్మికులు , పిల్లలు ఎక్కువగా పని చేస్తున్నారన్నారు. మన దృష్టికి రానంతమాత్రాన జిల్లాలో వెట్టి చాకిరి లేదని అనుకోరాదని , వెట్టి చాకిరి నిర్మూలనలో కార్మిక శాఖ పోలీస్ మరియు రెవెన్యూ శాఖలతో కలిసి సంయుక్తంగా ఆకస్మిక దాడులు నిర్వహించి బాధితుల వివరాలు సేకరించాలన్నారు. బాండెడ్ లేబర్ సిస్టమ్ యాక్ట్ -1976 కింద యజమానులపై తక్షణమే ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయాలన్నారు. విముక్తి పొందిన వెంటనే ప్రాథమిక ఖర్చుల కోసం ప్రభుత్వ నిబంధనల ప్రకారం నగదు సాయం అందించి , బాధితులకు 'ఉపాధి హామీ పథకం' కింద జాబ్ కార్డ్స్ మంజూరు చేయాలన్నారు. మిర్చి యార్డు వద్ద 170 షెడ్ల వద్ద కార్మికులు ,పిల్లలు పని చేస్తున్నారని ,వీటికి ఎటువంటి లైసెన్స్ లు లేవని , యజమానులు ఎవరో తెలియదని తనిఖీలకు వెళ్ళినప్పుడు వీరిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం కుదరడం లేదని కార్మిక శాఖ అధికారులు సమావేశంలో తెలిపారు. ఇందుకు సంబంధించి యజమానులకు లైసెన్స్ లు మంజూరు విషయమై మార్కెటింగ్ శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని డీఆర్ఓ సూచించారు.ఇతర రాష్ట్రాలు లేదా జిల్లాల నుండి వచ్చే వలస కార్మికుల వివరాలను ప్రత్యేక పోర్టల్లో నమోదు చేయాలని తెలిపారు.మిర్చి కార్మికులను నియమించుకునే కాంట్రాక్టర్లు, యజమానులు తప్పనిసరిగా కార్మిక శాఖ లైసెన్స్ పొందేలా చూడాలన్నారు.ఈ సమావేశంలో ఉప కార్మిక కమీషనర్ గాయత్రీ దేవి,డీసీపీఓ విజయ్ కుమార్,సహాయ కార్మిక కమీషనర్ కట్టా శ్రీనివాస్, ఐజియం తిరుపతి రావు,ఎన్ జీ ఓ ఈమని చంద్ర శేఖర్,ఏ ఎస్ డబ్ల్యుఓ ( తెనాలి ) చెంచు లక్ష్మి , సభ్యులు డి.శంకర రావు , జగజ్జీవన్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

### పరిశుభ్రమైన గ్రామాలు పట్టణాల నిర్మాణ సాధనలో

## ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

▸▸ జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

గుడ్లవల్లేరు, జూన్ 20 ( మనం న్యూస్)ః గ్రామాల స్వచ్ఛతతోనే మెరుగైన ఆరోగ్య సమాజనిర్మాణం సాధ్యమవుతుందని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. గుడివాడ నియోజకవర్గ పరిధిలోని గుడ్లవల్లేరు మండలం డోకిపర్రు గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ధనలక్ష్మి తో కలిసి కలెక్టర్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రజానీకం ఉద్యమంగా ముందుకు తీసుకు వెళ్ళవలసిన ఆవశ్యకతను వివరించారు. గ్రామంలోని పారిశుద్ధ్య కార్మికులతో మమేకమై గ్రామంలో పరిశుభ్రతకు వారు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. కార్మికులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి వారిని ఘనంగా సత్కరించారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రతి పౌరుడు తన బాధ్యతగా స్వీకరించాలని కలెక్టర్ కోరారు.



గ్రామంలో అమలు జరుగుతున్న స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమాల పురోగతిని సమక్షించే పరిశుభ్రత ప్రమాణాల మరింత మెరుగు కోసం పలు సూచనలు సలహాలు అందజేశారు. అనంతరం మన ఊరు --మన బాధ్యత శుభ్రత ఆరోగ్యం --శుభ్రత అభివృద్ధి అనే నినాదాలతో నిర్వహించిన అవగాహన ర్యాలీలో గ్రామ ప్రజలు ప్రజలు మహిళా సంఘాలు యువత స్వచ్ఛంద సంస్థలు చురుకుగా పాల్గొనడం పట్ల ఆయన అభినందించడంతోపాటు ఇదే స్ఫూర్తి భవిష్యత్తులో కొనసాగాలని ఆకాంక్షించారు. తొలుత ఆపరేషన్ క్లీన్ షిప్ కార్యక్రమంలో గ్రామంలో రహదారులు కాలువలు జనావాస ప్రాంతాల్లో విస్తృత స్థాయి పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు.



డిపిఓ ధనలక్ష్మి మాట్లాడుతూ, పరిశుభ్రత అనేది కేవలం ప్రభుత్వం బాధ్యత మాత్రమే కాదని ప్రతి పౌరుడు బాధ్యత కూడా అని పేర్కొన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇల్లు కార్యాలయాలు వీధులు పరిశుభ్రంగా ఉంచేందుకు ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. డోకిపర్రు గ్రామ పరిసరాల్లో చెత్తను తొలగించడం, రోడ్లను శుభ్రపరచడం, ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం వంటి కార్యక్రమాల్లో కలెక్టర్, డిపిఓ లు నేరుగా పాల్గొనడంతో డివిజన్ మండల స్థాయి పంచాయతీ విభాగం అధికారులు, సిబ్బంది, ప్రజల్లో ఉత్సాహం నెలకొంది. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారిని సంపత్ కుమారి, ఇన్చార్జి ఎంపిడీవో ఎండి ఇమ్రాన్, డిప్యూటీ ఎంపీడీవో అంజనాదేవి, గుడ్లవల్లేరు గ్రామపంచాయతీ కార్యదర్శి ఏ జె ఎల్ నరసింహారావు, మండల పరిధిలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రజాప్రతినిధులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో సాఫీగా సర్ ఇంటింటి సర్వే

**– బీఎల్వోల ద్వారా 5,95,296 ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ**

**– జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ, జూన్,20,(మనం న్యూస్)ః భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు జిల్లాలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ-సర్ ప్రక్రియకు సంబంధించి ఇంటింటి సర్వే సాఫీగా జరుగుతోందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. సర్ ప్రక్రియకు సంబంధించి జిల్లాలో 17,13,445 మంది ఓటర్లు ఉన్నారని, బీఎల్వోలు ఇప్పటివరకు 5,95,296 మంది (34.74%) ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందించినట్లు, అదేవిధంగా 29,146 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ పూర్తయినట్లు వెల్లడించారు. సర్ ప్రక్రియను సజావుగా నిర్వహించడంలో ఈ.ఆర్.ఓ.లు, ఏ.ఈ.ఆర్.వో.లు, బీ.ఎల్.వో.లు, సూపర్ వైజర్లు కీలక పాత్ర పోషించేలా దిశానిర్దేశం చేసినట్లు పేర్కొన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా జులై 14వ తేదీ వరకు బీఎల్వోలు ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలు అందిస్తారని, నింపిన వాటిని తిరిగి సేకరిస్తారని, ఇందుకు ప్రతి ఇంటికీ కనీసం మూడుసార్లు వెళ్లనున్నారని తెలిపారు. అర్హులను ఓటరు జాబితాలో ఉండేలా చేయడంతోపాటు అనర్హులు, మృతులు, శాశ్వతంగా వలసవెళ్లిన వారు, ఒకటి కంటే ఎక్కువ చోట్ల పేర్లు ఉండటం వంటి వారి ఓట్లను తొలగించి స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా లక్ష్యంగా చేపట్టిన ఈ సర్ ప్రక్రియలో ప్రజలు చైతన్యవంతంగా పాల్గొని ఈ బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు. పోలింగ్ కేంద్రముల హేతుబద్ధీకరణ: పోలింగ్ కేంద్రముల హేతుబద్ధీకరణ విషయములో ఎన్నికల సంఘం వద్ద గుర్తింపు పొందిన జాతీయ మరియు ప్రాంతీయ రాజకీయ పక్షముల ప్రతినిధులతో సమావేశమును త్వరలో ఏర్పాటు చేస్తామని, వారి వద్ద నుండి వచ్చిన సలహాలు, సూచనలను అనుగుణంగా పోలింగ్ కేంద్రముల జాబితాలను తయారు చేస్తామని, సవరించిన జాబితాలను ఈనెల 26 వ తేదీలోగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వారికి పంపుతామని, భారత ఎన్నికల కమిషన్ వారి ఆమోదం అనంతరం ఓటర్ల డేటా బేస్ యందు సవరణలను జూలై 14వ తేదీ లోపున పూర్తి చేస్తామని తెలిపారు.

# ఆంధ్ర హాజీలకు ఘన స్వాగతం

▸ ప్రభుత్వ ఏర్పాట్లపై హర్షం



గుంటూరు, జూన్ 20: (మనం న్యూస్ ప్రతినిధి): పవిత్ర హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని తెలంగాణ రాష్ట్రంలోని శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ హాజీలకు ఏపీ హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలు,ఏర్పాట్లపై హాజీలు సంతృప్తి వ్యక్తం చేశారని ఆయన తెలిపారు.హజ్ యాత్ర సందర్భంగా ప్రభుత్వం అందించిన సహకారం, ప్రయాణ ఏర్పాట్లు,వసతి,ఇతర సేవలు ప్రశంసనీయంగా ఉన్నాయని హాజీలు పేర్కొన్నారు.యాత్రికుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న కూటమి ప్రభుత్వానికి వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్లకు హాజీలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. హజ్ యాత్రికుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు అభినందనీయమని వారు పేర్కొన్నారు.హజ్ యాత్రను సాఫీగా పూర్తి చేసుకుని స్వదేశానికి చేరుకోవడం ఆనందంగా ఉందని హాజీలు తెలిపారు. యాత్ర విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు,హజ్ కమిటీ అధికారులు మరియు సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు.



# అమరావతిలో ఏపీఎల్ క్రికెట్ జాతర

▸ 24 నుంచి మంగళగిరిలో సెమీఫైనల్స్, ఫైనల్

▸ ప్రధాన అతిథిగా నారా లోకేష్

మంగళగిరి, జూన్ 20 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) తుది దశ పోటీలు రాజధాని ప్రాంతం అమరావతిలోని మంగళగిరి క్రికెట్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) అధ్యక్షుడు కేశినేని శివనాథ్ తెలిపారు. జూన్ 24 నుంచి 30 వరకు సెమీఫైనల్స్, ఫైనల్ మ్యాచ్లు జరుగనున్నాయని శనివారం స్టేడియంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.విశాఖపట్నంలో ప్రారంభమైన ఏపీఎల్కు, అనంతరం కడపలో జరిగిన మ్యాచ్లకు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు మంగళగిరిలో జరిగే తుది దశ పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. వర్షాలు లేదా ప్రతికూల వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఫైనల్ మ్యాచ్కు ప్రత్యేకంగా రిజర్వ్ డే కూడా కేటాయించినట్లు చెప్పారు.మంగళగిరి స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసినట్లు కేశినేని శివనాథ్ తెలిపారు. స్టేడియంలో 75 గదులు, రెండు ఆధునిక డ్రెస్సింగ్ రూములు, కామెంటరీ బాక్స్, బ్రాడ్కాస్ట్ సెంటర్, అత్యాధునిక జిమ్, మీడియా గ్యాలరీ, కామెంటేటర్ల కోసం ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. విశాఖపట్నం స్టేడియానికి ఏమాత్రం తీసిపోకుండా అన్ని వసతులు కల్పించామని పేర్కొన్నారు.ఏసీఏ ఆధ్వర్యంలో త్వరలో మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) పోటీలు కూడా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. బీసీసీఐ షెడ్యూల్తో పాటు ఏపీఎల్, మహిళల లీగ్లను కలిపి చూస్తే ఏడాదిలో దాదాపు 200 రోజులపాటు స్టేడియం వినియోగంలో ఉండే అవకాశముందని తెలిపారు. జూన్ 30న జరిగే ఫైనల్ మ్యాచ్కు నారా లోకేష్ ముఖ్య అతిథిగా హాజరవుతారని వెల్లడించారు.రాష్ట్రవ్యాప్తంగా క్రికెట్ను ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో విశాఖపట్నం, కడప, మంగళగిరి వేదికలుగా పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల యువ క్రికెటర్లకు ఏపీఎల్ గొప్ప అవకాశంగా మారుతోందని, ఐపీఎల్ తరహాలో భవిష్యత్తు అంతర్జాతీయ ఆటగాళ్లు ఈ వేదిక నుంచి వెలుగులోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.మంగళగిరి స్టేడియం మొత్తం సామర్థ్యం 26 వేల మంది ప్రేక్షకులదైనా, భద్రతా కారణాల దృష్ట్యా ప్రస్తుతం 10 వేల నుంచి 15 వేల మంది వరకు వీక్షించేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. స్టేడియానికి చేరుకునే రహదారుల అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, ప్రేక్షకులకు మెరుగైన రాకపోకల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రతి మ్యాచ్ రోజు ప్రేక్షకుల కోసం : సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై ఏపీఎల్ పోటీలను విజయవంతం చేయాలని కేశినేని శివనాథ్ పిలుపునిచ్చారు.



# లీ ఫార్మా ,లీ హెల్త్ డొమైన్ ఆధ్వర్యంలో హెచ్.బి.ఎల్ ఉద్యోగులకు ఉచిత వైద్య శిబిరం

▸ ఎముకలు,కీళ్లకు ప్రత్యేక పరీక్షలు

▸ ఉద్యోగులు ఆరోగ్య పట్ల జాగ్రత్తలు వహించాలి

▸ లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి





విశాఖపట్నం ,దువ్వాడ.జూన్, 20,మనం న్యూస్:ఉద్యోగులు ఆరోగ్య విషయంలో నిత్యం జాగ్రత్తలు వహించాలని,రోజు తీసుకునే ఆహారంలో పోషకాలు ఉండాల చూసుకోవాలని,మంచి ఫలాలతో కూడిన ఆహారం తీసుకోవాలని పేర్కొన్నారు. హెచ్.బి.ఎల్ (ఏఆఔ) కంపెనీ ఉద్యోగుల కోసం ఉచిత ఎముకలు మరియు కీళ్ళ ఆరోగ్య వైద్య శిబిరం లీ ఫార్మా లిమిటెడ్ మరియు లీ హెల్త్ డొమైన్ , లీ ఫార్మా యూనిట్-3 దువ్వాడ సంస్థతో కలిసి తమ ఉద్యోగుల కోసం 2026 జూన్ 16 మరియు 17 తేదీలలో (మంగళవారం, బుధవారం) ఉచిత ఎముకలు మరియు కీళ్ళ ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించాయి. ఈ వైద్య శిబిరం ద్వారా దాదాపు 300 మంది ఉద్యోగులు లబ్ది పొందారు. శిబిరంలో పాల్గొన్న వారికి పలు రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు, వాటిలో: హ్యాండ్ గ్రిప్ స్ట్రెంత్ (చేతి పట్టు బలం) బి.ఎమ్.ఐ (ఆఱ - బాడీ మాస్ ఇండెక్స్) హెచ్.బి (ఏఛ - హిమోగ్లోబిన్) ఆర్.బి.ఎస్ (ఖఆఖ - రాండమ్ బ్లడ్ షుగర్) బి.పి (ఆ - రక్తపోటు) బోన్ మినరల్ డెన్సిటీ (ఆ - ఎముకల సాంద్రత పరీక్ష) బాడీ కంపోజిషన్ అనాలిసిస్ (శరీర నిర్మాణ విశ్లేషణ) ఈ పరీక్షల అనంతరం, వైద్యులు మరియు పోషకాహార నిపుణులు (న్యూట్రిషనిస్టులు) నివేదికలను పరిశీలించి, అవసరమైన ఆహారపు అలవాట్లు మరియు జీవనశైలి మార్పులపై ఉద్యోగులకు వ్యక్తిగత కౌన్సిలింగ్ మరియు సలహాలను అందించారు. ముఖ్య ప్రతినిధులు: ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరై విజయవంతం చేశారు, ఈ సందర్భంగా లీ ఫార్మా డైరెక్టర్ అళ్ళ లీలా రాణి





మాట్లాడుతూ ప్రధానంగా ఉద్యోగులు ఆహారపు అలవాట్లలో జాగ్రత్తలు పాటించాలని,ఎముకలు,కీళ్లు పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరోజిని మరియు జయలక్ష్మి (క్యాంప్ కోఆర్డినేటర్లు) డాక్టర్ రాధిక మాధురి, మరియు క్రాంతి, (పోషకాహార నిపుణులు) భాగ్యలత మరియు పావని, (జి.ఎన్.ఎమ్ - నర్సింగ్ స్టాఫ్) లీ ఫార్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ లో ఘనంగా జరిగిన నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు

హనుమాన్ జంక్షన్: జూన్ 20 ( మనం న్యూస్ ): ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవలు అందిస్తూవేలాది పేదకుటుంబాల జీవితాలలో వెలుగులు నింపుతున్న స్వర్గీయ నందమూరి తారకరామారావు కుమార్తె, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి, మంత్రివర్యులు నారా లోకేష్ మాతృమూర్తి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ వైస్ చైర్ పర్సన్ మహిళలకు మార్గదర్శకురాలు,నారా భువనమ్మ జన్మదిన వేడుకలు శనివారం రాత్రి హనుమాన్ జంక్షన్ లో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ జంక్షన్ టీడీపీ టౌన్ పార్టీ అధ్యక్షులు అట్లూరి శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జి చిన్నాల లక్ష్మీనారాయణ, ఋఇ చైర్మన్ కొమ్మారెడ్డి రాజేష్, ఏఎంసి డైరెక్టర్ గార్లపాటి



రాజేశ్వరరావు, మండల కార్యనిర్వాహక కార్యదర్శి కర్ర ప్రసాద్ పాల్, మొవ్వ వేణుగోపాల్,మండల తెలుగుయువత అన్నె చైతన్య, కాకుల శ్రీనివాసరావు,వడ్డిల్లి లక్ష్మి,ఎటీ ఎన్ టీ యు సి జెన్ని భూపతి, కాకుల శ్రీను, గరికిపాటి వెంకటేశ్వరరావు, దయాల రాజీవకాంత్, లింగం శ్రీధర్, వరిగంజి కిషోర్, కొల్లి చందు,తాడిశెట్టి శ్రీను, కొల్లూరి చంద్రకాంత్, అక్కినేని గోకుల్, తొంటిపాక సత్యన్నారాయణ, తమిరి రమేష్, చలసాని ఈశ్వర్, లింగవరపు లోకేష్, ఈడే నారాయణ,గుడివాడ విజయానంద్, బెజవాడ శివయ్య,అక్కినేని ప్రసాద్ మరియు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# స్వచ్ఛ గ్రామాల కోసం ప్లాస్టిక్‌పై యుద్ధం!

- ఆపరేషన్ క్లీన్ స్వీప్‌తో ప్లాస్టిక్ రహిత గ్రామాల దిశగా అడుగులు
- పరిశుభ్ర గ్రామాల కోసం ప్రజలందరి భాగస్వామ్యం అవసరం!
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎమ్మెల్యే శ్రీరాంరాజగోపాల్

(విజయవాడ,మనం బ్యూరో): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల థీమ్గా చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని శనివారం జగ్గయ్యపేట మండలం ధర్మవరపుపాడు తండా గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్ర ముప్పుగా మారిందన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల నేల, నీరు, గాలి కలుషితమవుతున్నాయని, భవిష్యత్ తరాల ఆరోగ్యంపై కూడా దుష్ప్రభావం పడుతుందని తెలిపారు. ప్లాస్టిక్ రహిత గ్రామాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వినియోగాన్ని పూర్తిగా మానుకుని గుడ్డ సంచులను మాత్రమే వినియోగించాలని కలెక్టర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గుడ్డ సంచుల వినియోగాన్ని ఒక సామాజిక ఉద్యమంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ, గ్రామాల పరిశుభ్రతకు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలనలో ప్రతి కుటుంబం భాగస్వాములు కావాలని కోరారు. గుడ్డ సంచుల వినియోగాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో గ్రామస్తులకు గుడ్డ సంచులను పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీలను పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని అధికారులు సూచించారు. ఇంటి వద్దనే చెత్తను సక్రమంగా నిర్వహించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా స్వచ్ఛమైన గ్రామాల నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సీతామహాలక్ష్మి, రెవెన్యూ డివిజనల్ అధికారి జి. అనిల్ కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్, మండల అధికారులు, గ్రామాధికారులు, గ్రామ నాయకులు, పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.



# నీట్ పరీక్ష ప్రతి దశలోనూ అప్రమత్తంగా ఉండాలి



- ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలి
- విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వర్తించండి
- నీట్ పరీక్ష నిర్వహణపై కలెక్టర్ లక్ష్మీశ టెలీ కాన్ఫరెన్స్

విజయవాడ, జూన్, 20,(మనం న్యూస్): ఈ నెల 21న నీట్ (యూజీ) - 2026 పునఃపరీక్ష జరగనున్న నేపథ్యంలో పరీక్ష నిర్వహణలోని ప్రతి దశలోనూ అప్రమత్తంగా ఉండాలని.. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వర్తించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ శ్రీ ఏపీఎస్ రెడ్డి హాల్ నుంచి కలెక్టర్ లక్ష్మీశ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కో ఆర్డినేటర్లు, అబ్జర్వర్లు, పరీక్షా కేంద్రాల సూపరింటెండెంట్లు తదితరులు హాజరైన ఈ టీసీలో కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశం చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ రాష్ట్రస్థాయి కార్యక్రమాలు కూడా ఆదివారం జరగనున్నందున పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రవాణా, ట్రాఫిక్ నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రతి అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. జిల్లాలో మొత్తం 31 పరీక్ష కేంద్రాల్లో 10,800 అభ్యర్థులు పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5.15 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రానికి అభ్యర్థులను ఉదయం 11 గంటల నుంచి 1.30 గంటల వరకు అనుమతిస్తారన్నారు. బయోమెట్రిక్ తీసుకోవడంలో విద్యార్థులకు చిన్నపాటి అసౌకర్యం కూడా కలగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. బయోమెట్రిక్ తదితర విషయాల్లో ఎన్టీఏ మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.

# ప్రజా సేవలో రెవెన్యూ శాఖ పాత్ర అమూల్యం



- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,జూన్,20,(మనం ప్రతినిధి): శనివారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో రెవెన్యూ డే వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరవేయడంలో రెవెన్యూ శాఖ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ స్థాయి నుంచి ప్రజలకు అందించడంలో రెవెన్యూ శాఖ ముందుండి పనిచేస్తోందని తెలిపారు. భూ సంబంధిత సేవలు, విపత్తు నిర్వహణ, ఎన్నికల నిర్వహణ, సామాజిక భద్రతా పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు నిరంతరం సేవలందిస్తున్నారని అన్నారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సేవలు అందించడం ప్రతి రెవెన్యూ ఉద్యోగి బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ సేవలను మరింత వేగవంతంగా, సమర్థవంతంగా అందించాలని సూచించారు. ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకాన్ని పెంపొందించడంలో రెవెన్యూ శాఖ పాత్ర అత్యంత కీలకమని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాసరెడ్డి, ఏపీఆర్ఎస్ఏ జిల్లా ప్రెసిడెంట్ బత్తిన రామకృష్ణ, కార్యదర్శి యలమంచిలి రవి, కలెక్టరేట్ కార్యదర్శి కమ్మిలి నాగ భూషణం తదితరులు పాల్గొన్నారు.





# కరవు నేలపై ఆశల జలధార

**30 ఏళ్లు పూర్తి చేసుకున్న వెలిగొండ!**

**బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి**



మార్కాపురం,జూన్,20,(మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్లో అత్యంత ప్రతిష్టాత్మకమైన సాగునీటి మరియు తాగునీటి ప్రాజెక్టులలో ఒకటైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు 30 సంవత్సరాల చరిత్రను పూర్తిచేసుకుని కీలక దశకు చేరుకోవడం విశేషమని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.1996 మార్చి 5వ తేదీన అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరిగిందని.. మళ్ళీ ముప్పై ఏళ్ల తరువాత ఆయన చేతులమీదుగానే ప్రారంభం అవుతుండటం సంతోషకరమన్నారు. కరవు, తాగునీటి సమస్యలు, ఫ్లోరైడ్ బాధలతో సతమతమవుతున్న ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజలకు శాశ్వత పరిష్కారం అందించాలనే మహోన్నత సంకల్పంతో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగిందన్నారు.. ముప్పై ఏళ్ల తర్వాత ఈ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వచ్చే దశకు చేరుకోవడం చారిత్రాత్మక ఘట్టమని ఆయన అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా శ్రీశైలం జలాశయం బ్యాక్వాటర్ల నుంచి 43.5 టీఎంసీల నీటిని నల్లమల కొండల కింద నిర్మించిన భారీ సొరంగాల ద్వారా నల్లమలసాగర్కు తరలించే విధంగా ప్రణాళిక రూపొందించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే సుమారు 4.38 లక్షల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల్లోని సుమారు 15 లక్షల మందికి పైగా ప్రజలకు తాగునీటి సౌకర్యం కలుగుతుంది. దేశంలోనే అత్యంత క్లిష్టమైన ఇంజినీరింగ్ అద్భుతాల్లో వెలిగొండ ప్రాజెక్టు ఒకటిగా నిలిచిందని డాక్టర్ ఏలూరి పేర్కొన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో సుమారు 18.8 కిలోమీటర్ల పొడవైన జంట సొరంగాల నిర్మాణం భారత జలవనరుల చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందన్నారు. ఈ సొరంగాలు పూర్తయిన తర్వాత రాయలసీమ సరిహద్దు ప్రాంతాలు, ప్రకాశం జిల్లా కరవు మండలాల భవిష్యత్తు పూర్తిగా మారిపోతుందని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు కేవలం సాగునీటి పథకం మాత్రమే కాదని, ఇది లక్షలాది మంది రైతుల జీవితాలను మార్చే జీవనాడి అని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల వ్యవసాయ ఉత్పత్తి పెరగడం, ఉద్యాన పంటల సాగు విస్తరించడం, భూగర్భ జలాలు మెరుగుపడడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడం, ఉపాధి అవకాశాలు పెరగడం వంటి అనేక ప్రయోజనాలు కలుగనున్నాయని తెలిపారు. మూడు దశాబ్దాలుగా ప్రజల ఆకాంక్షగా ఉన్న వెలిగొండ ప్రాజెక్టు పూర్తయితే ప్రకాశం జిల్లా అభివృద్ధి చరిత్రలో కొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించడం అభినందనీయమని, వెలిగొండ నీళ్లు ప్రతి రైతు పొలానికి చేరే రోజు సమీపం లోనే ఉందని డాక్టర్ ఏలూరి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఉత్తర అమెరికాలో ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన మిరియాల శ్రీనివాసరావుకి శుభాకాంక్షలు తెలిపిన సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట జూన్ 20 మనం న్యూస్ః** ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన జనసేన పార్టీ ఐటీ వింగ్ హెడ్ మిరియాల శ్రీనివాసరావుకు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర అమెరికా ప్రత్యేక ప్రతినిధిగా నియమితులైన జనసేన పార్టీ ఐటీ వింగ్ హెడ్ మిరియాల శ్రీనివాసరావు కి ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను శుభాకాంక్షలు తెలిపారు. మంగళగిరిలోని కెనరా గ్రాండ్ హోటల్లో జనసేన పార్టీ ఐటీ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన సభలో ముఖ్య అతిథిగా సామినేని ఉదయభాను పాల్గొని, శ్రీనివాసరావు ని సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉత్తర అమెరికాలో నివసిస్తున్న ప్రవాస ఆంధ్రులకు ఈ పదవి ద్వారా మరింత సమర్థవంతమైన సేవలు అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం మరియు ప్రవాస భారతీయుల మధ్య వారధిగా నిలిచి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి విశేషంగా దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎం ఎస్ ఐ డి సి చైర్మన్, మంగళగిరి జనసేన పార్టీ ఇంచార్జ్ చల్లపల్లి శ్రీనివాసరావు , ఏపీఐఐసీ డైరెక్టర్ మరియు జనసేన పార్టీ కార్యదర్శి రాజేష్ , మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య , శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు,నందిగామ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తంబళ్లపల్లి రమాదేవి , మిరియాల వెంకటేశ్వరరావు , చందు సాంబశివరావు , ఐటీ వింగ్ సభ్యులు, పలువురు జనసేన నాయకులు పాల్గొన్నారు

## మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన వల్లభనేని వెంకట్రావు

**తాడేపల్లి, జూన్ 20, మనం న్యూస్ః** అనారోగ్యంతో బాధపడుతున్న వైద్యఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు శనివారం పంపిణీ చేశారు.తాడేపల్లి,15 వ వార్డ్ కి చెందిన తాడిబోయిన నాగ కోటేశ్వరరావు కి 61,982 /- వేల రూపాయలు,18 వ వార్డ్ కి చెందిన బండిరెడ్డి శ్రావణి కి 1,23,144/- వేల రూపాయలు,20 వ వార్డ్ కి చెందిన కుంబా జగదీష్ కి 25,000/- వేల రూపాయలు,21 వ వార్డ్ చెందిన వెల్దుర్తి వెంకటరమణ కి 42,302/- వేల రూపాయలు, 23 వ వార్డ్ కి చెందిన ఆవుల ఆంజనేయులు కి 50,250/- వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, టీడీపీ నాయకులు అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు చేయించిన మంత్రి నారా లోకేష్ కి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు,తాడిబోయిన భాస్కర్,జి.నాగేశ్వరరావు ఇట్టా పెంచలయ్య, ఇట్టా భాస్కర్, సంజీవరెడ్డి, శ్రీను,టి. గోపి కె.సాయి చందు,టి.దుర్గారావు,షేక్ అమీర్, హరికృష్ణ, యూ.ధనుజ్, అంజిరెడ్డి, అన్వయ, అశోక్,అన్నెం కుసుమ,రాజు, అంకలరావు, శ్రీను,కె శైలజ, రాజేష్,చిన్న బచయ్య, హను మంతరావు,సాంబశివరావు, సాంబయ్య,నాగుల్ మీరా, భాగ్య లక్ష్మి, మల్లేశ్వరరావు,షేక్ బాజీ, తదితరులు పాల్గొన్నారు.





# రైతులకు కొండంత అండగా ప్రభుత్వం

### మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్
### గొల్లపూడిలో 'అన్నదాత సుఖీభవ' నిధుల విడుదల
### కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ

**విజయవాడ రూరల్, జూన్, 20,(మనం న్యూస్)ః** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం నిధుల విడుదల కార్యక్రమం శనివారం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ , మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు , జెడ్పీ మాజీ చైర్మన్ గద్దె అనురాధ , విజయవాడ మార్కెట్ కమిటీ ఏ.ఎం.సి చైర్మన్ నర్రావాసు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు పాల్గొన్న కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలుచేస్తున్న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద అర్హులైన ప్రతిఒక్కరికీ లబ్ధి చేకూర్చడం జరుగుతుందని.. జిల్లాలో 2026 సంవత్సరానికిగాను మొదటి విడత కింద శనివారం రూ. 79.14 కోట్లు లబ్ధిచేకూరుతోంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతు కుటుంబాలకు నేరుగా ఆర్థిక సహాయం అందించి వ్యవసాయ ఖర్చుల భారం తగ్గించడమే లక్ష్యమన్నారు. మైలవరం నియోజకవర్గంలోని ఐదు మండలాల రైతులకు ఈ విడతలో నిధులు విడుదలయ్యాయని తెలిపారు. ఇబ్రహీం పట్నం మండలంలో 3,237 మంది రైతులకు రూ.1.62 కోట్లు, జి.కొండూరు మండలంలో 7,558 మంది రైతులకు రూ.3.78 కోట్లు, మైలవరం మండలంలో 7,389 మంది రైతులకు రూ.3.69 కోట్లు, రెడ్డిగూడెం మండలంలో 8,395 మంది రైతులకు రూ.4.20 కోట్లు, విజయవాడ రూరల్ మండలంలో 3,662 మంది రైతులకు రూ.1.83 కోట్లు 'అన్నదాత సుఖీభవ' పథకం కింద జమయ్యాయని వివరించారు. అదేవిధంగా పీఎం కిసాన్ పథకం కింద ఇబ్రహీంపట్నం మండలంలో 2,116 మంది రైతులకు రూ.0.42 కోట్లు, జి.కొండూరు మండలంలోని 6,206 మందికి రూ.1.24 కోట్లు, మైలవరం మండలంలోని 6,371 మందికి రూ.1.27 కోట్లు, రెడ్డిగూడెం మండలంలో 5,992 మందికి రూ.1.20 కోట్లు, విజయవాడ రూరల్ మండలంలోని 2,573 మందికి రూ.0.51 కోట్లు జమయ్యాయని తెలిపారు. మొత్తంగా మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా 30,241 మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.15.12 కోట్లు, 23,258 మంది రైతులకు పీఎం కిసాన్ కింద రూ.4.64 కోట్లు, కలిపి 53,499 మంది రైతులకు రూ.19.78 కోట్ల ఆర్థిక సహాయం అందిందని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు వెల్లడించారు.భారత ప్రధాని నరేంద్ర మోదీ కి, సీఎం చంద్రబాబు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, మంత్రి లోకేష్ కి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.



## కొనతాలపల్లిలో నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం



**▸▸ గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం**

**▸▸ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

వీరులపాడు, జూన్ 20(మనంన్యూస్)ః వీరులపాడు మండలం కొనతాలపల్లి గ్రామంలో శనివారం నాడు నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులు, కూటమి నాయకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలు చిన్నచిన్న ఆరోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా కొనతాలపల్లి గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయని తెలిపారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, వైద్య సేవలపై అధికారులను అడిగి తెలుసుకుని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని సూచించారు. అనంతరం ఆసుపత్రి భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, వైద్య సిబ్బందితో మాట్లాడి రోగులకు మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యతను గుర్తు చేశారు. ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఆరోగ్య రంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వైద్య సిబ్బంది, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగంతో ఆరోగ్య సమస్యలు



▶▶ **దోకిపర్రు గ్రామంలో ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**దోకిపర్రు (గుడ్లవల్లేరు): జూన్ 20,మనం న్యూస్ః** ప్లాస్టిక్ వినియోగంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, దాని వినియోగాన్ని తగ్గించడం ద్వారా ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని, అందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పిలుపునిచ్చారు.స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ గుడ్లవల్లేరు మండలం, డోకిపర్రు గ్రామంలో నిర్వహించిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులు, పారిశుద్ధ్య సిబ్బంది, అధికారులతో కలిసి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ వాడకు - ప్రాణాలు తీయకు, ప్లాస్టిక్ బాటిల్ కంటే స్టీల్ బాటిల్ మేలు, ప్లాస్టిక్ బ్యాగ్ వద్దు - క్లాత్ బ్యాగ్ ముద్దు వంటి నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించి పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూచించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వినియోగం మానవ ఆరోగ్యానికి, పర్యావరణానికి తీవ్రమైన హాని కలిగిస్తోందని అన్నారు. ప్రస్తుతం ప్రజలు వేడి టీ, కాఫీ వంటి పానీయాలను ప్లాస్టిక్ కవర్లు కప్పుల్లో తీసుకోవడం వల్ల అందులోని రసాయనాలు ఆహారంలో కలిసిపోయి ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నాయని తెలిపారు. గతంలో అరుదుగా కనిపించే క్యాన్సర్ వంటి వ్యాధులు నేడు అనేక మందిని వేధిస్తున్నాయని, జీవనశైలి మార్పులు, ప్లాస్టిక్ వినియోగం పెరగడం కూడా ఇందుకు ఒక కారణమని పేర్కొన్నారు. తన వ్యక్తిగత అనుభవాలను గ్రామస్తులతో పంచుకున్న కలెక్టర్, కృష్ణా జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన ప్రారంభ రోజుల్లో తన వాహనంలో ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు వినియోగించేవారని, అయితే వాటి వల్ల పర్యావరణానికి హాని కలుగుతుందని గుర్తించి వెంటనే స్టీల్ బాటిళ్ల వినియోగాన్ని ప్రారంభించినట్లు చెప్పారు. ప్రస్తుతం తాను ఎక్కడికి వెళ్లినా సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్కు బదులుగా పర్యావరణ హిత వస్తువులనే ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో చిన్న చిన్న మార్పులు చేసుకుంటే పెద్ద మార్పు సాధ్యమవుతుందని కలెక్టర్ అన్నారు. షాపింగ్కు వెళ్లేటప్పుడు క్లాత్ బ్యాగులు, కూరగాయలు, పండ్లు కొనుగోలు చేసే సమయంలో బుట్టలు, హోటళ్ల నుంచి ఆహారం తీసుకువచ్చే సమయంలో స్టీల్ లేదా ఇతర పునర్వినియోగ పాత్రలు తీసుకెళ్లడం వంటి అలవాట్లు పెంపొందించుకోవాలని సూచించారు. టీ, కాఫీల కోసం ప్లాస్టిక్ కప్పులకు బదులుగా ఫ్లాస్కులు, స్టీల్ పాత్రలను వినియోగించాలని కోరారు. గ్రామ ప్రజలందరూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ఒక ప్రతిజ్ఞగా తీసుకుని, తమ గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ రహిత గ్రామాల నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారిణి ఎం ధనలక్ష్మి, ఎంపీడీవో ఎండి ఇమ్రాన్, డిప్యూటీ ఎంపీడీవో జిఎస్ఎస్ అంజనాదేవి, సచివాలయం, పారిశుద్ధ్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# అటల్ పెన్షన్ పథకాల గురించి బిజెపి కార్యకర్తల అవగాహన



**నందిగామ,జూన్20(మనం న్యూస్):** నందిగామలో పోస్టఫిస్ దగ్గర స్థానిక బిజెపీ కార్యకర్తల ఆధ్వర్యంలో వయోజనులకు వృద్దులకు మరియు ఆడపిల్లలకు ఉపయోగపడే వివిధరకాల పథకాలు గురించి వివరించటం జరిగింది. మన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ మాజీ ప్రధాని అటల్ బిహారి వాజపేయ్ పేరు మీద గల వివిధ రకాల పథకాల అమలు గురించి స్థానిక ప్రజలకు అవగాహన కల్పిస్తూ అందరికి పత్రులు అందచేయటం జరిగింది.12 సవత్సరాల ప్రధానమంత్రి నరేంద్రమోడీ పరిపాలన లో యావత్ భారతావని మొత్తం అభివృద్ధి భాటలో నడుస్తుందని పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో కూటమి సర్కారు డబల్ ఇంజిన్ తో అభివృద్ధి జరుగుతుంది. రాబోయే రోజులలో కూడా ఆంధ్రప్రదేశ్ కు వివిధరకాల ప్రయోజనాలు సమకూరు తాయని వివరించ తమ్ జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, బిజెపి ఓబిసి మోర్చా నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నరు.

# ఇగ్నైట్ సెల్కు స్కోచ్ కీర్తి కిరీటం..

▶▶ **జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ చొరవకు జాతీయ స్థాయి అవార్డు**

▶▶ **స్వర్ణాంధ్ర, వికిసిత్ భారత్ దార్శనికతకు అనుగుణంగా వినూత్న కార్యాచరణ**

▶▶ **టీమ్ ఎన్టీఆర్ జిల్లా సమష్టి కృషికి ఫలితమన్న కలెక్టర్ లక్ష్మీశ**




**(విజయవాడ,మనం న్యూస్ ప్రతినిధి):** వినూత్నంగా అడుగులు వేస్తేనే అన్నింటా వికాసానికి ద్వారాలు తెరుస్తాయి.. ముఖ్యమంత్రి దార్శనికత, వినూత్న కార్యాచరణ స్ఫూర్తికి అనుగుణంగా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ప్రారంభించిన ఇగ్నైట్ సెల్కు జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. తాజాగా ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు లభించింది. న్యూఢిల్లీలోని ఆగస్టు క్రాంతిమార్గ్, పీహెచ్డీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ వేదికపై శనివారం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ తరపున జిల్లా పరిశ్రమల అధికారి ఎం.మధు పాల్గొని అవార్డును స్వీకరించారు. అవార్డు రావడంపై కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ దేశంలో పరిపాలన, అభివృద్ధి, సృజనాత్మక కార్యక్రమాల అమల్లో విశిష్ట సేవలను గుర్తిస్తూ అందజేసే ఈ అవార్డుకు ఇగ్నైట్ సెల్ ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. స్కోచ్ సంస్థ నిర్వహించిన కఠినమైన, పారదర్శకమైన, ఫలితాల ఆధారిత మూల్యాంకన ప్రక్రియలో అన్ని దశలను విజయవంతంగా పూర్తిచేసిన అనంతరం ఇగ్నైట్ సెల్ ప్రాజెక్టు అవార్డుకు ఎంపికయిందన్నారు. రెగ్యులేటరీ ఫ్రేమ్వర్క్ ఫర్ వికసిత్ భారత్ అంశంపై నిర్వహించిన 108వ స్కోచ్ సదస్సులో భాగంగా అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగిందన్నారు. ప్రభుత్వ పరిపాలనలో వినూత్న ఆలోచనలు, ప్రజా సేవల మెరుగుదల, అభివృద్ధి కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు గుర్తింపుగా లభించిన ఈ జాతీయ స్థాయి పురస్కారం టీమ్ ఎన్టీఆర్ జిల్లా సమష్టి కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో సాంకేతికత, కొత్త ఆలోచనలు, సమర్థవంతమైన పరిపాలనకు ప్రాధాన్యతనిస్తూ చేపట్టిన కార్యక్రమాలకు ఈ అవార్డు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర 2047 దార్శనిక ప్రణాళికకు అనుగుణంగా దశల వారీగా లక్ష్యాలను చేరుకునేందుకు జిల్లాస్థాయిలో ఇగ్నైట్ (ఋజౌటర్ఝ్బజ్ఞ్ జౌట ఎటౌర్త్రీజ్టి జిటౌఞఝ్రౌఞ్టుఞజ్ఞ్ణిజ ఋఛౌర్ఝ్ఛ జ్ఝ్బట్బజ్ఞ్ణిజ ఋఝౌర్బజ్ఞ్, ఖ్ఛిఞ్ఝౌజూౌఞ ఛ్ఞ ఉఛౌఞ్బఞజ్ఞ్ణిజ ఉ్టట్ఛఞ్ఛ్ఝ్ఛటు) సెల్ పేరుతో వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించామని.. కలెక్టరేట్, ఆకాంక్షిత బ్లాకులు పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయాల ప్రాంగణాల్లో రోజుకో డిపార్టుమెంట్ ఇగ్నైట్ సెల్ను ఏర్పాటు చేసి.. ఆయా శాఖల పరిధిలోని పథకాలు, కార్యక్రమాలపై ప్రజలు, సందర్శకులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సందేహాలను నివృత్తి చేయడంతో పాటు ఆర్థికంగా, సాంకేతికంగా, మార్కెటింగ్ పరంగా అవసరమైన సహాయసహకారాలు అందిస్తున్నామని.. అభివృద్ధి, సంక్షేమాన్ని చివరిమైలు వరకు చేరువచేసేందుకు, వినూత్న ఆలోచనలను ప్రోత్సహించేందుకు ఇగ్నైట్ సెల్ ఉపయోగపడుతోందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

# ‘యోగాంధ్ర’ వేడుకల్లో రాష్ట్ర శిల్పారామం చైర్పర్సన్



**గుంటూరు జూన్ 20 (మనం న్యూస్ ప్రతినిధి)ః** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ‘యోగాంధ్ర’ మాసోత్సవాల వేడుకలు గుంటూరు శిల్పారామ వేదికగా అత్యంత వైభవంగా జరిగాయి. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత మరియు భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ ఉమ్మడి వేడుకలకు ఏపీ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫట్స్ అండ్ కల్చరల్ సొసైటీ చైర్పర్సన్ శ్రీమతి చేరెడ్డి మంజులారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ‘నటరాజ్ ఆరట్స్ అండ్ సైన్స్ అకాడమీ’ (ౖబట్జ అట్టట్ఛఞ ఖిఛిజ్ఞఛ్ఛ అఛ్ఛఛ్ఝుఙ) విద్యార్థులు మరియు కళాకారులు ప్రదర్శించిన విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.యోగాసనాలకు, సాంప్రదాయ నృత్య కళను జోడిస్తూ వారు ప్రదర్శించిన ‘యోగా నృత్య రూపకం’సందర్శకులను మంత్రముగ్ధులను చేసింది. భారతీయ సనాతన సంస్కృతిని,యోగా విశిష్టతను చాటిచెప్పేలా అకాడమీ ప్రతినిధులు చేసిన ఈ ప్రయత్నం అందరి ప్రశంసలు అందుకుంది. చైర్పర్సన్ ప్రసంగం ముఖ్య విషయాలు:ఈ సందర్భంగా చైర్పర్సన్ చేరెడ్డి మంజులారెడ్డి మాట్లాడుతూ,ముఖ్యమంత్రి సంకల్పంతో రూపుదిద్దుకున్న ‘యోగాంధ్ర’ ఉద్యమం ద్వారా ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కేవలం హస్తకళలకే పరిమితం కాకుండా, శిల్పారామాలను ఇలాంటి ఉన్నతమైన సాంస్కృతిక, ఆరోగ్య వేదికలుగా మార్చడం ఆనందంగా ఉందన్నారు. అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిన నటరాజ్ ఆరట్స్ అండ్ సైన్స్ అకాడమీ నిర్వాహకులను, విద్యార్థులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.ఈ భారీ కార్యక్రమాన్ని గుంటూరు శిల్పారామం ఇన్ఛార్జ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (అ ఋఛిజ్ఛటఙ్ఛ) యశ్వంత్ పర్యవేక్షణలో కార్యాలయ పరిపాలనా బృందం అత్యంత విజయవంతంగా నిర్వహించింది. జూనియర్ అసిస్టెంట్లు(జూనియర్అసిస్టెంట్ )నాగార్జున, అదీప్ మరియు భవానీ లు ముందుండి ఏర్పాట్లను సమన్వయం చేశారు. పర్యాటకులకు, కళాకారులకు మరియు ఆహుతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వసతులు, వేదిక నిర్వహణ మరియు కార్యక్రమ ప్రణాళికను పక్కాగా అమలు చేసి అధికారుల ప్రశంసలు అందుకున్నారు. గుంటూరు శిల్పారామం ప్రగతికి, ఇలాంటి మరిన్ని వినూత్న సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు తమ సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఇన్ఛార్జ్ ఏఓ యశ్వంత్ తెలిపారు.కార్యక్రమం ముగింపులో నటరాజ్ ఆరట్స్ అండ్ సైన్స్ అకాడమీ కళాకారులకు చైర్పర్సన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.



## నగర ప్రజల భాగస్వామ్యంతోనే

# క్లీన్ గుంటూరు సాకారం

**పరిశుభ్రత అత్యంత ప్రాధాన్యత కల్గిన అంశం**

**స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ**

**నగర కమిషనర్ కె. మయూర్ అశోక్**

**గుంటూరు నగర పాలక సంస్థ జూన్ 20 (మనం న్యూస్ ప్రతినిధి):** గుంటూరు నగరం క్లీన్, గ్రీన్ గుంటూరుగా మారాలంటే నగర ప్రజల విస్తృత భాగస్వామ్యం కీలకమని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర (సాసా) కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల పాటు చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కొనసాగింపులో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జిఎంసి ప్రధాన కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి, మార్కెట్ మెయిన్ రోడ్ స్వీపింగ్, విజ్ఞాన మందిరం దగ్గర కల్వర్ట్ ఫాగింగ్, డ్రైన్లలో టేమిఫాజ్ స్ప్రే, సిల్ట్ తొలగింపు, పబ్లిక్ టాయ్ లెట్స్ శుభ్రత పరిశీలన చేసి, విజ్ఞాన మందిరం ప్రాంగణంలో స్వచ్ఛత ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి మూడవ శనివారం సాసా కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించామని,గత నాలుగు శనివారాల నుండి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' అనే ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టడం వల్ల ఈసారి సాసా కార్యక్రమం మరింత ప్రత్యేకంగా నిలిచిందని పేర్కొన్నారు.ఆపరేషన్ క్లీన్ స్వీప్లో భాగంగా ప్రతి వారం ఒక థీమ్ను నిర్దేశించుకున్నామని, అందులో మొదటి వారంలో విజిబుల్ క్లీన్నెస్ మీద దృష్టి సారించగా,రెండవ వారంలో డ్రైన్ క్లీనింగ్,బల్క్ వేస్ట్ జనరేటర్స్ మరియు కొత్తగా వచ్చిన సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ 2026 పై ప్రత్యేకంగా దృష్టి సారించామని వివరించారు.ఒక క్యాంపెయిన్ మోడ్ను తీసుకొని చాలా చోట్ల విజిబుల్ క్లీన్నెస్, డ్రైన్ క్లీనింగ్లను పెద్ద ఎత్తున నిర్వహించామని, అలాగే మాన్సూన్ యాక్షన్ ప్లాన్లో భాగంగా డ్రైన్లలో పూడికతీత పనులను కూడా చాలా వరకు పూర్తి చేయడం జరిగిందని వెల్లడించారు.అయితే క్యాంపెయిన్ మోడ్లో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టినప్పుడు,ఆపరేషన్ లేదా మిషన్ ముగిసిన తర్వాత కూడా అదే స్ఫూర్తితో నిరంతరం కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్పష్టం చేశారు. 'ఏదైనా ఒక పనిని చేసి అలాగే వదిలేయకూడదు;మనం సాధించిన విజిబుల్ క్లీన్నెస్ను ఇలాగే కంటిన్యూస్గా మెయింటైన్ చేయాలి.ప్రతి ఒక్క చిన్న సందులో ఉండే డ్రైన్లను కూడా రెగ్యులర్గా క్లీన్ చేస్తూ ఉండాలి. పరిశుభ్రత అనేది అత్యంత ముఖ్యమైన అంశమని మనమందరం గుర్తుంచుకొని దీనిపై పని చేయాలి' అని పిలుపునిచ్చారు.శానిటేషన్ సూపర్వైజర్స్,శానిటేషన్ ఇన్స్పెక్టర్స్ మరియు మిగతా శానిటేషన్ సిబ్బంది అంతా తమ పరిధిలోని ప్రాంతాల పరిశుభ్రత తమ బాధ్యతగా భావించి పనిచేస్తే, తప్పకుండా గుంటూరు నగరాన్ని ఒక మంచి క్లీన్ అండ్ గ్రీన్ గుంటూరుగా మార్చగలమని ధీమా వ్యక్తం చేశారు.ఈ ప్రయాణంలో శానిటేషన్ సిబ్బందితో పాటు ప్రజలు కూడా స్వయంస్ఫూర్తితో భాగస్వాములు కావాలని కోరారు.ఎన్జీఓలు,సివిల్ సొసైటీలు అందరూ కలిసి వస్తేనే ఈ పరిశుభ్రతను నిలబెట్టుకోగలమని,కాబట్టి ప్రతి వార్డ్ లో ఉండే యాక్టివ్ సిటిజన్స్ మరియు అసోసియేషన్లను కూడా భాగస్వాములు కావాల్సిందిగా స్థానిక అధికారులు, సిబ్బంది విజ్ఞప్తి చేయాలని సూచించారు. ఎందుకంటే ప్రజల భాగస్వామ్యం ఉంటేనే క్లీన్నెస్ను నిర్వహణ చేయడం. సాధ్యమవుతుందన్నారు. 'మనం ఉదయాన్నే ఎంత శుభ్రం చేసినా,మళ్ళీ ఎవరైనా చెత్తను విసిరేస్తూ,లిటరింగ్ చేస్తూ ఉంటే ఆ శ్రమకు ఫలితం ఉండదు. కావున ప్రతి వార్డులో, ప్రతి వీధిలో,ప్రతి ప్రాంతంలో మనమంతా ప్రజలతో కలిసికట్టుగా పని చేయాలి'అని వివరించారు.స్వచ్ఛ సర్వేక్షన్లో మన నగరానికి దేశంలోనే టాప్ ర్యాంక్ రావాలని ఆకాంక్షిస్తూ, కార్యక్రమానికి సహకరిస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా మన్నారు. కార్యక్రమంలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ,అదనపు కమిషనర్ జి.సాంబశివ రావు, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు,ఎస్ఈ సుందర్రామి రెడ్డి,ఎంహెచ్ఓ డాక్టర్ సురేష్,బయాలజిస్ట్ శేషయ్య,ఉపా సెల్ పిఓ సింహాచలం మేనేజర్ బాలాజీ బాష, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నారాయణరెడ్డి, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్, పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**ఇటీవల చనిపోయిన పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

**గుంటూరు పశ్చిమ జూన్ 20 (మనం న్యూస్ ప్రతినిధి):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఇటీవల మరణించిన పలువురు పార్టీ నాయకులు,కార్యకర్తల కుటుంబాలను వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు.తొలుత గుంటూరు 22వ డివిజన్కు చెందిన టీడీపీ సీనియర్ నాయకులు స్వర్గీయ మాబు సుభాని కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే గళ్ళా మాధవి పరామర్శించి,వారి సేవలను స్మరించుకున్నారు. అనంతరం 23వ డివిజన్ రఘురామ్ నగర్ (గొరిలదొడ్డి), నగరంపాలెం ప్రాంతానికి చెందిన కోరే రాధ కుటుంబ సభ్యులను కలిసి సానుభూతి వ్యక్తం చేశారు. అలాగే గాజులవారి వీధిలో నివసిస్తున్న స్వర్గీయ షేక్ సాంబయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.తదుపరి 44వ డివిజన్ మాజీ డివిజన్ అధ్యక్షులు స్వర్గీయ కంచర్ల శ్రీనివాస్ రావు కుటుంబ సభ్యులను కలిసి వారి మృతిపట్ల ప్రగాఢ విచారం వ్యక్తం చేశారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, ఆయన లేని లోటు తీరనిదని అన్నారు.అనంతరం రజక సంఘ నాయకులు కంచర్ల శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే గళ్ళా మాధవి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజాసేవలో కీలక పాత్ర పోషిస్తారని,వారి కుటుంబాలకు పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.



# పరిశుభ్రత, భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి



**అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

**గుంటూరు పశ్చిమ జూన్ 20 (మనం న్యూస్ ప్రతినిధి):** స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 44వ డివిజన్ అరుంధతి నగర్లోని అంగన్వాడీ కేంద్రాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్ర నిర్వహణ, పిల్లలకు అందుతున్న సేవలు, పరిశుభ్రత ప్రమాణాలపై సమగ్రంగా పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే, కేంద్ర నిర్వహణ తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడీ పిల్లలతో కాసేపు సరదాగా ముచ్చటిస్తూ వారి చదువు, ఆటపాటలు, ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకున్నారు.కేంద్రానికి వచ్చే గర్భిణీలు,బాలింతలు మరియు చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారం నాణ్యత, మెనూ అమలు తీరు పై స్వయంగా ఆరా తీశారు. పిల్లలకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించడమే కాకుండా, వారితో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యతను తెలుసుకున్నారు.తనిఖీలో భాగంగా అంగన్వాడీ కేంద్ర భవనం, మరుగుదొడ్లు, వాటర్ షింక్లు తదితర సౌకర్యాలను పరిశీలించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొన్ని అంశాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రంలో పరిశుభ్రతను మరింత మెరుగుపరచాలని, పిల్లలకు అందించే భోజనం నాణ్యతను పెంచాలని,మరలా ఆకస్మిక తనిఖీకి వస్తామని, అప్పుడు సంతృప్త స్థాయిల్లో అంగన్వాడీ కేంద్రాన్ని నడపాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.అనంతరం సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ కేంద్ర సిబ్బంది మరియు ఎన్డీయే కూటమి నాయకులతో కలిసి స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. రాష్ట్రాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా పరిశుభ్రతపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ సేవలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలవుతు న్నాయో లేదో నిరంతరం పర్యవేక్షిస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆకస్మిక తనిఖీలు



**నరసరావుపేట, జూన్ 20: (మనం న్యూస్ ప్రతినిధి):** నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు శనివారం నరసరావుపేట పట్టణంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణ పరిధిలోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి సౌకర్యాలపై ఆరా తీశారు. వెంకటరెడ్డి నగర్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని,ప్రభుత్వ పాఠశాలను ఎమ్మెల్యే పరిశీలించారు.విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, మౌలిక వసతులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.బాబా పేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, సిబ్బంది హాజరుపై సమీక్షించారు. ఎస్ఆర్కేటీ కాలానిలో రెండు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. పిల్లలకు అందజేస్తున్న పౌష్టికాహారం, పరిసరాల పరిశుభ్రత, హాజరు రిజిస్టర్లను పరిశీలించారు.తనిఖీల సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని,పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం,విద్య అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో లబ్ధిదారులకు చేరేలా చూడాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పై ప్రతి ఒక్కరూ సమగ్ర అవగాహన కల్గి ఉండాలి



**ఎటువంటి అపోహలకు గురి కాకుండా విజయవంతంగా పూర్తి చేయాలి**

**గుంటూరు నగరపాలక సంస్థ జూన్ 20 (మనం న్యూస్ ప్రతినిధి)**: కేంద్ర ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్) పై ప్రతి ఒక్కరూ సమగ్ర అవగాహన కల్గి ఉండాలని, ఎటువంటి అపోహలకు గురి కాకుండా విజయవంతంగా పూర్తి చేసేందుకు సహకరించాలని తాడికొండ ఈఆర్ఓ ఎం.గంగరాజు కోరారు.శనివారం స్థానిక శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎన్నికల ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి,నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ ఆదేశాల మేరకు గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గ బిఎల్ఓలు, బిఎల్ఏలకు ఎస్ఐఆర్పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తాడికొండ ఈఆర్ఓ ఎం.గంగరాజు మాట్లాడుతూ బీఎల్వోలు ఇంటింటికి వచ్చినప్పుడు అడిగే పత్రాలను,వివరాలను ప్రజలుముందుగానే సిద్ధం చేసుకోవాలని కోరారు.ప్రతి ఓటరుకు రెండు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేస్తారని,వాటిలో ఓటరు స్వయంగా పూర్తి చేసి బీఎల్వోకు ఇవ్వాల్సి ఉంటుందన్నారు.ఒక ఫారంపై బీఎల్వో సంతకం చేసి ఎక్నాలెడ్జ్మెంట్గా ఓటరుకు అందజేస్తారని చెప్పారు.ప్రజలు తమ ఓటరు గుర్తింపు కార్డు, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అలాగే 2002 సంవత్సరంలో తాము లేదా తమ కుటుంబ సభ్యులు నమోదు అయి ఉన్నఓటరు జాబితా, పోలింగ్ కేంద్రం వివరాలు, తల్లిదండ్రులు, తాతలు, అమ్మమ్మలు లేదా నానమ్మల ఎపిక్ కార్డులు అందుబాటులో ఉంటే మ్యాపింగ్ ప్రక్రియ మరింత సులభంగా జరుగుతుందని తెలిపారు. వివాహం తర్వాత ఇతర ప్రాంతాలకు వెళ్లిన మహిళలు, ఇటీవల ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకున్న వారు, తమ తల్లిదండ్రుల ఓటరు వివరాలను ముందుగానే సేకరించి ఉంచుకోవాలని సూచించారు. పారదర్శకమైన ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా ప్రతి ఒక్కరూ బీఎల్వోలకు సహకరించి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, బిఎల్ఏలు కూడా క్షేత్ర స్థాయిలో ఎస్ఐఆర్ పై ప్రజలకు అవగాహన కల్గించాలని కోరారు.సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ ఈఆర్ఓ జి.సాంబశివరావు,ఏఈఆర్ఓ సిహెచ్ .శ్రీనివాస్, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ బాలాజీబాష, డిప్యూటీ తహశీల్దారు నాగ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**గుంటూరు జూన్ 20( మనం న్యూస్ ప్రతినిధి)**: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'యోగాంధ్ర' కార్యక్రమంలో భాగంగా,శనివారం తాడేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉండవల్లి గుహలు వద్ద నిర్వహించిన యోగా కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో యోగా గురువు బాబా రాందేవ్ రాష్ట్ర యోగా ప్రకృతి వైద్య విభాగ సలహాదారు మంతెన సత్యనారాయణ రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి గుంటూరు జిల్లా పోలీస్ శాఖ తరపున చేపట్టిన భద్రతా మరియు బందోబస్తు ఏర్పాట్లను జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఐఏఎస్ తో కలిసి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,ఐపీఎస్ క్షేత్ర స్థాయిలో పర్యటించి సమగ్రంగా పరిశీలించారు.వీవీఐపీలు, వీఐపీలు మరియు కార్యక్రమానికి హాజరయ్యే ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని,జిల్లా అదనపు ఎస్పీ(లా అండ్ ఆర్డర్) ఎ.టి.వి.రవికుమార్ పర్యవేక్షణలో ఉండవల్లి గుహలు మరియు పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టబడ్డాయి.కార్యక్రమ వేదిక, వీవీఐపీల రాకపోకల మార్గాలు, ట్రాఫిక్ నిర్వహణ,వాహనాల పార్కింగ్,ట్రాఫిక్ మళ్లింపులు, భద్రతా తనిఖీలు,రూట్ బందోబస్తు,రూట్ క్లియరెన్స్ పార్టీలు,బాంబ్ డిటెక్షన్ (ఆ్ర) బృందాల తనిఖీలు తదితర చర్యలు సమర్థవంతంగా అమలు చేయబడ్డాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విధుల్లో పాల్గొంటున్న పోలీసు అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని,వేదిక పరిసర ప్రాంతాలు మరియు రాకపోకల మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని,ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని, పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (ఔ) ఎ.టి.వి.రవి కుమార్,నార్త్ డీఎస్పీ మురళీకృష్ణ, ఎస్బీ డీఎస్పీ అలహరి శ్రీనివాస్,ఏఆర్ డీఎస్పీ సంకురయ్య,తాడేపల్లి సీఐ శ్రీ వీరేంద్రబాబు. ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం




**రైతుల ఖాతాల్లో రూ.13.81 కోట్లు జమ**

**నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు**

**నరసరావుపేట, జూన్ 20: (మనం న్యూస్ ప్రతినిధి)**: రైతు సంక్షేమానికి అగ్ర ప్రాధాన్యం ఇస్తూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటి రంగంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తోందని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. శనివారం నరసరావుపేట మార్కెట్ యార్డ్లో నిర్వహించిన అన్నదాత సుఖీభవ.పీఎం కిసాన్ నిధుల విడుదల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన డిజిటల్ స్క్రీన్ ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాలను రైతులు వీక్షించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతులు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి తీసుకున్న చర్యలను వివరించారు.రాష్ట్రంలో రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు అన్నదాత సుఖీభవ.పీఎం కిసాన్ పథకం ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు. ఈ పథకం కింద నరసరావుపేట నియోజకవర్గ రైతుల ఖాతాల్లో రూ.13.81 కోట్లు జమ అయినట్లు వెల్లడించారు.ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును రైతులకు అందజేశారు.వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంలో కృషి విజ్ఞాన్ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎమ్మెల్యే చెప్పారు. ఆధునిక సాగు పద్ధతులు,భూసార పరీక్షలు, పంటల వైవిధ్యీకరణపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాయని పేర్కొన్నారు.వరి సాగుపై మాత్రమే ఆధారపడకుండా మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు.మార్కెట్ యార్డుల్లో గోదాముల నిర్మాణం చేపట్టి రైతులు తమ ఉత్పత్తులను నిల్వ చేసుకునే అవకాశం కల్పిస్తామని, కోల్ స్టోరేజ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి పంటలకు గిట్టుబాటు ధర వచ్చే వరకు నిల్వ ఉంచుకునే సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రస్తుతం నిలిచిపోయిన కోల్ స్టోరేజ్ నిర్మాణ పనులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కాంప్లెక్స్ ఎరువుల అధిక వినియోగం వల్ల భూసారం దెబ్బతింటోందని,రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించి సమతుల్య ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే భూసార పరీక్షలను విస్తృతంగా నిర్వహించి నకిలీ విత్తనాల నియంత్రణకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందన్నారు.వ్యవసాయానికి అనుబంధంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) పనులను అనుసంధానం చేయడం ద్వారా రైతులకు మరింత ప్రయోజనం కలిగేలా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే వివరించారు. ఇది రైతుల ప్రభుత్వం.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది అని ఆయన స్పష్టం చేశారు.అన్నదాత సుఖీభవ..పీఎం కిసాన్ పథకాన్ని భవిష్యత్తులో మరింత విస్తరించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రైతు కుటుంబాల ఆదాయం పెంపు కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే కార్యక్రమం చేపడతామని చెప్పారు. సభలో రైతులకు 50 శాతం సబ్సిడీపై విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం వ్యవసాయ రంగంలో విశేష సేవలు అందించిన రైతులకు అవార్డులు ప్రదానం చేశారు.కార్యక్రమంలో నరసరావుపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనాటి శ్రీనివాసరావు,రొంపిచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మొండితోక రాణి,రామారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, కపిలవాయి విజయ్కుమార్,వాసిరెడ్డి రవి, నాగిరెడ్డి తదితరులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది,వ్యవసాయ శాఖ అధికారులు,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు సహకరించండి

**పామర్రు,జూన్ 20(మనం న్యూస్ )**: స్వర్ణాంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ నిర్వహణలోభాగంగా శనివారం గ్రామసచివాలయ ఉద్యోగులు పర్యావరణంపరిరక్షణకు వర్తకులు వినియోగదారులు సహకరించాలనిప్లాస్టిక్ క్యారీ బ్యాగులు ప్రతి ఒక్కరు చేయూతనివ్వాలని కోరుతూ, పామర్రు నాలుగురోడ్లు కూడలి వరకుర్యాలీశనివారంనిర్వహించారు.ఈప్లాస్టిక్నిర్మూలనకొరకుమొక్కుబడిగా ర్యాలీలు నిర్వహించడం కన్నా ఫ్యాక్టరీల్ని ప్రభుత్వం నిషేధించవచ్చుగా అని ప్రజలనుంచివిమర్శలువస్తున్నాయి.గ్రామ సచివాలయఉద్యోగులు ప్రస్తుత సీజన్లో విద్యార్థులకు అవసరమైన ధ్రువపత్రాలకు వస్తే కార్యాలయాలు వదిలేసి ప్లాస్టిక్ నిషేధ అవగాహన ర్యాలీలో పాల్గొనడంఎంతవరకు సబబు ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇలాంటి అవగాహన సదస్సులు పారిశుధ్య సిబ్బంది హరిత రాయబారులతో నిర్వహించాల్సిఉన్న,సచివాలయ ఉద్యోగులతో మొక్కుబడిగా నిర్వహిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈఓబి.వెంకటేశ్వరరావు, సచివాలయలకార్యదర్శులు నరేష్ తిరుమల బోసు, ఉమా, సంబంధిత సచివాలయ ఉద్యోగులు,సానిటరీ ఇన్స్పెక్టర్ సుధాకర్, పంచాయతీ అటెండర్లు, ప్రైవేట ఏజెన్సీ ఇంటి పన్ను వసూల దారులు పాల్గొన్నారు.



# సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత క్రమంలో తక్షణమే నిర్మాణం చేపట్టాలి

**జూన్ 30న చలో విజయవాడ- ముప్పాళ్ళ నాగేశ్వరరావు**

**గుంటూరు జూన్ 20 (మనం న్యూస్ ప్రతినిధి):** హై లెవెల్ ఛానల్ లో పూడికను తీయాలని,దాంతోపాటు ముళ్ళుకంపను తొలగించి ఛానల్ కట్టలను బలోపేతానికి చర్యలు చేపట్టాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాల నాగేశ్వరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్ల డ్రైనేజీలో పూడికి తీసి , ముళ్ళ కంపను తొలగించడం ద్వారా రైతుల పంటలను ముంపు గురికాకుండా తగు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.శనివారం గుంటూరులోని మల్లయ్య లింగం భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం,ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘాల సంయుక్త సమావేశం జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కొల్లి రంగారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై నాగేశ్వరావు మాట్లాడుతూ గుంటూరు హైలేవల్ ఛానెల్ మీద ఉన్న లాక్కులకు మరమ్మతులు చేపట్టి సాగునీరు సక్రమంగా పంటలకు అందే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జల్లవాగులో పూడిక తీయకపోవటం వలన ప్రతి ఏడాది వేలాది ఎకరాల్లో పంటలు ముంపుగురై రైతాంగం నష్టపోతున్నారని ఈ వాగును ప్రక్షాళన చేసి మరమ్మతులు చేపట్టాలని కోరారు. సాగునీటి సమస్యల పరిష్కారానికి జూన్ 30న విజయవాడలో జరిగే రైతాంగ ఆందోళనకు గుంటూరు జిల్లా నుంచి పెద్ద ఎత్తున రైతాంగం పాల్గొని విజయవంతం చేయాలని ముప్పాళ్ళ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టుల కాలవల నిర్మాణం తక్షణమే చేపట్టాలని, పంట కాలవలలో ఉన్న పూడిక, గురపు డెక్క ,తూడికాడ తొలగించి సాగునీటి వ్యవస్థను మేరుగు మర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 35 ప్రాజెక్టులకు క్యాలెండర్ ప్రకటించిందని కానీ ఆ ప్రాజెక్టుల నిర్మాణానికి కావలసిన నిధులు కేటాయించకుండా తేదీలు నిర్ణయిస్తే ఫలితం ఉండదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో 1027 ఎత్తిపోతల పథకాలు ఉంటే ఇందులో 150 పథకాలు మాత్రమే పనిచేస్తున్నాయని ,మిగిలినవన్నీ రాష్ట్ర ప్రభుత్వం నిర్వాహకం వలన మూల పడ్డాయని మండిపడ్డారు.ఎత్తిపోతల పథకాల మరమ్మత్తులకు నిధులు కేటాయించి తద్వారా సాగునీటిని అందించి రైతులను ఆదుకోవడానికి చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్రంలో సుమారు 40 వేల చెరువులు ఉన్నాయని గత కొన్ని సంవత్సరాలుగా ఈ చెరువుల మరమ్మత్తులు నోచుకోవడం లేదని, చాలా ప్రాంతాల్లో చెరువుల ఆక్రమణకు గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. చెరువుల ఆక్రమణలను తొలగించి చెరువుల కట్టలను బలోపేతానికి తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. గత రెండేళ్లుగా కౌలురైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయకపోవడం చాలా దారుణమన్నారు.సొంత భూమి కలిగిన రైతులతో పాటు కౌలు రైతుల కూడా అన్నదాత సుఖీభవ పథకం అమలు చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. లక్ష రూపాయలు పంట రుణం తీసుకొని సకాలంలో తిరిగి చెల్లించిన రైతాంగానికి వడ్డీ రాయితీ బకాయిలు రూ.500 కోట్లు వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు. బయట మార్కెట్లో తక్కువ ధరకు అమ్ముకొని నష్టపోయిన మొక్కజొన్న రైతులకు ప్రభుత్వ హామీ ప్రకారం ధరల వ్యత్యాస పథకం కింద ఎకరానికి రూ.21 వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు.సిపిఐ గుంటూరు జిల్లా సమితి కార్యదర్శి కోటామాలయాద్రి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతాంగానికి తక్షణమే పెట్టుబడి రాయితీ,భీమా నష్టపరిహారాలు చెల్లించాలని కోరారు.రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కొల్లిరంగారెడ్డి, పచ్చల శివాజీ మాట్లాడుతూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ను పెంచి పంట రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.విఠల్ రెడ్డి,పీవీ జగన్నాధం లు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానం ప్రకారం కౌలురైతులకు సులభంగా గుర్తింపు కార్డులు జారీ చేయాలని, తద్వారా వడ్డీ లేని పంట రుణాలు అందించి ఆదుకోవాలని కోరారు.సిపిఐ గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పసుపు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు,రైతు సంఘం నాయకులు పచ్చల సాంబశివరావు,ముప్పాల సాంబశివ,ఇనాబత్తుల సూర్యానారణ,కూసం నాగిరెడ్డి, కొల్లి శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# వృద్ధిడిని బెదిరించి దోపిడీ చేసిన ముద్దాయి ని కేవలం 48 గంటల వ్యవధిలోనే అరెస్ట్ చేసి చోరీ సొత్తు సుమారు 250000/- విలువ కలిగిన 2 బంగారు ఉంగరాలు రికవరీ చేసిన కొల్లిపర పోలీస్



**గుంటూరు జూన్ 20( మనం న్యూస్ ప్రతినిధి):** 18.06.2026 న ఉదయం 07:00 గంటలకు గుంటూరు జిల్లా, కొల్లిపర మండలం మరియు గ్రామ నివాసి అయిన కొల్లి వెంకట శ్రీనివాస రెడ్డి, ఖి/ౢ రామిరెడ్డి అను అతను ది. 18.06.2026న తెల్లవారుజామున 4:30 గంటల సమయంలో నిద్రలేచి ఇంటి తలుపు తీయగా, బయట ఉన్న ఒక అపరిచిత వ్యక్తి లోపలికి వచ్చి, ఆయన్ని మంచంపైకి నెట్టి, 'నీ చేతికి ఉన్న ఉంగరాలు నాకు ఇవ్వు, లేకపోతే చంపేస్తాను' అని బెదిరించగా భయభ్రాంతులకు గురైన పిర్యాది , తన చేతులకు ఉన్న సుమారు 16 గ్రాములు కలిగిన 2 బంగారు ఉంగరాలు అతనికి ఇచ్చినారు. ఆ అపరిచిత వ్యక్తి ఉంగరాలను మరియు టీవీ టేబుల్ మీద ఉన్న శామ్సంగ్ ఫోన్ తీసుకుని పారిపోయాడు. ఎవరో గుర్తుతెలియని దొంగ ఇంట్లోకి చొరబడి దొంగతనం చేసినట్లు రిపోర్టు ఇచ్చినారు.కొల్లిపర యస్.ఐ ౡ.ఇ.ప్రసాద్ గారు ఇట్రూ.68/2026 /ట 329(4), 308(2) ఆూఖి ాజ ఓాజూజూజీజీఇ్చట్చ ఖి గా కేసు నమోదు చేసి, కేసు వివరాలు శ్రీ తెనాలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్ కి తెలియపరచగా, ఇన్స్పెక్టర్ ఉత్తర్వులు మేరకు సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్,కొల్లిపర ఎన్ సి.ప్రసాద్, కొల్లిపర సిబ్బంది హెచ్ సి రామకోటేశ్వరరావు, పోలీసులు రామకృష్ణ ,కూర్మరావు మరియు హెచ్ జి లను,ఒక టీం గా ఫామ్ చేసి సదరు కేసులో దర్యాప్తు చేపట్టినారు.సదరు కేసులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు సీసీ కెమెరా ల ద్వార దర్యాప్తు చేపట్టి దొంగతనం చేసిన వ్యక్తి బాపట్ల జిల్లా,చెరుకుపల్లి మండలం,రాంబొట్లవారి పాలెం గ్రామస్తుడు పగడం ఉమాశంకర్ రెడ్డి గా గుర్తించి ఖచ్చితమైన సమాచారంతో ది.20.06.2026 వ తేది ఉదయం వల్లభాపురం గ్రామ కరకట్ట వద్ద వున్న ఆంజనేయ స్వామి బొమ్మ దగ్గర ముద్దాయిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి దొంగిలించబడిన బంగారపు ఉంగరాలు-2 సుమారు 240000/విలువ కలిగినవి రికవరీ చేసి ముద్దాయిని రిమాండ్ కు తరలించడం జరిగినది.ఫిర్యాదు అందిన సకాలంలో స్పందించి కేవలం 48 గంటల లోపే దొంగను అరెస్ట్ చేసి, ప్రాపర్టీ రికవరీ చేసిన తెనాలి రురల్ సిఐ నాయబ్ రసూల్ ని,కొల్లిపర ఎస్సై ప్రసాద్,ని మరియు వారి సిబ్బందిని తెనాలి డి.ఎస్.పి బి. జనార్ధన్ రావు అబినందించినారు.ఈ సందర్భంగా తెనాలి డిఎస్పి బి జనార్దన్ రావు, మాట్లాడుతూ కొల్లిపర మండల గ్రామ ప్రజలందరూ విరివిగా సీసీ కెమెరాలు మీ గృహాలకు అలాగే గ్రామంలో మెయిన్ సెంటర్లో అమర్చుకోవాల్సిందిగా కోరినారు సీసీ కెమెరాలు 24 గంటలు నిఘా కలిగి ఉంటాయి కావున గ్రామస్తులు మరియు దాతలు ముందుకు వచ్చి ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు అమర్చకోవాల్సిందిగా కోరినారు.

# పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవతో రైతన్నలకు భారీ ఊరట

**నందిగామ నియోజకవర్గంలో 30,216 మంది రైతుల ఖాతాల్లో రూ.20.27 కోట్లు జమ**

**ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కార్యక్రమాన్ని రైతులతో కలిసి వీక్షించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**




**నందిగామ,జూన్20(మనమ్ న్యూస్ ):** పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన పీఎం కిసాన్ - అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో కూటమి నేతలు, రైతులతో కలిసి పాల్గొని ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రసంగాలను వీక్షించారు.ఈ సందర్భంగా నందిగామ నియోజకవర్గ పరిధిలోని 30,216 మంది రైతుల ఖాతాలకు తొలివిడతగా ఒక్కో రైతుకు రూ.7,000 చొప్పున మొత్తం రూ.20.27 కోట్ల నిధులు నేరుగా జమ కావడం పట్ల రైతులకు శుభాకాంక్షలు తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా రైతులకు సకాలంలో ఆర్థిక సహాయం అందడంతో వ్యవసాయ పెట్టుబడి భారం తగ్గి, వ్యవసాయ పనులు మరింత సులభతరం అవుతాయని ఆమె తెలిపారు. రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని, ప్రతి రైతు కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదా చైర్మన్లు, వైస్ చైర్మన్లు కార్పొరేషన్ డైరెక్టర్లు కూటమి నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్లో వినతుల స్వీకరణ

**సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత: గద్దె రామమోహన్**



**విజయవాడ తూర్పు జూన్ 19( మనం న్యూస్):** ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెలిపారు. పటమట అశోక్నగర్లోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్లో ఆయన ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పంపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాదర్బార్లో వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఆర్థికేతర సమస్యలను వెంటనే పరిష్కరిస్తుండగా, నిధులు అవసరమయ్యే అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో జరిగిన సమావేశంలో గాదె సాయికృష్ణ మిస్సింగ్ వ్యవహారం చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా గద్దె రామమోహన్ మాట్లాడుతూ సాయికృష్ణ అంశంపై వైఎస్సార్సీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న ఫొటోలు సాయికృష్ణవికావని, అవి నవీన్కు సంబంధించినవని పోలీసులు నిర్ధారించినట్లు తెలిపారు.కులాల మధ్య విభేదాలు సృష్టించేలా కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. వాస్తవాలను పక్కనపెట్టి తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో గద్దె క్రాంతికుమార్, ముమ్మనేని ప్రసాద్, చెన్నుపాటి గాంధీ, పెనుగొండ శ్రీను, పీరుబాబు, పొట్లూరు రవీంద్ర, గోగుల యేసు, సోము తదితరులు పాల్గొన్నారు.

# కారుమూరి సునీల్ అరెస్టు అక్రమం

- ప్రశ్నించే వారిపై కేసులు పెట్టడం దుర్మార్గం
- వైసీపీ యువజన నేతలు



**విజయవాడ తూర్పు జూన్ 20 (మనం న్యూస్)ః** వైసీపీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కారుమూరి సునీల్ను అక్రమంగా అరెస్ట్ చేశారని ఎన్టీఆర్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కొరివి చైతన్య ఆరోపించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టులకు పాల్పడుతున్నారని విమర్శించారు. బీసీ వర్గానికి చెందిన నేతను లక్ష్యంగా చేసుకుని చర్యలు చేపట్టడం ఆందోళనకరమన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మద్యం విక్రయాలు పారదర్శకంగా జరిగాయని, నాణ్యమైన మద్యం అందించడంతో పాటు బెల్ట్ షాపులను నియంత్రించారని తెలిపారు. ఎంఆర్పీ ధరలకే మద్యం విక్రయించాలని ఆదేశాలు ఉండేవని, అధిక ధరలకు విక్రయాలు జరిపిన వారిపై చర్యలు తీసుకునేవారని చెప్పారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ పాలనలో మద్యం దుకాణాల్లో అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు.ప్రజల ఆరోగ్యంతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని, మద్యం అమ్మకాల వ్యవహారంలో సరైన విధివిధానాలు పాటించడం లేదని విమర్శించారు. ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. జిల్లా యువజన విభాగం కార్యదర్శి సుకుందరావురావు మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజలకు మెరుగైన పాలన అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శులు పెద్దిరెడ్డి శివారెడ్డి, షేక్ మహారాజ్, జిల్లా యువజన విభాగం కార్యదర్శి బొడ్డు తరుణ్, పశ్చిమ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు కేసరి రాజశేఖర్ రెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షులు బొడ్డు అశోక్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొల్లు రవీంద్ర కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సామినేనిఉదయభాను

**జగ్గయ్యపేట జూన్ 20 మనం న్యూస్ః** రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర కు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూగర్భ, గనులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన సందర్భంగా విజయవాడలోని వారి క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు మరియు సామినేని ఉదయభాను తనయులు సామినేని ప్రశాంత్ లు పాల్గొన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర ప్రజాసేవలో మరింత విజయాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఉదయభాను ఆకాంక్షించారు.



# క్రాంతికుమార్ మృతిపై సీబీఐ విచారణ జరపాలి



- కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం: వైసీపీ నేతలు

**విజయవాడ తూర్పు జూన్ 20 (మనం న్యూస్)ః** క్రాంతికుమార్ మృతి ఘటనపై సీబీఐతో విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వైసీపీ నేతలు డిమాండ్ చేశారు. విజయవాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో క్రాంతికుమార్ తండ్రి పేరుపోగు వెంకటేశ్వరరావుతో పాటు వైసీపీ నాయకులు టీజేఆర్ సుధాకర్ బాబు, నందిగం సురేష్, ఆదిమూలపు సురేష్, మల్లాది విష్ణు మాట్లాడారు. తన కుమారుడు క్రాంతికుమార్ను పోలీసులు వేధించారని, పోలీసుల భయంతోనే అతడు ప్రాణాలు కోల్పోయాడని వెంకటేశ్వరరావు ఆరోపించారు. సీఐ నాగరాజు వేధింపులపై ఫిర్యాదు చేసినప్పటికీ పోలీస్ కమిషనర్ నుంచి స్పందన లేదన్నారు. తన కుమారుడికి న్యాయం జరిగే వరకు న్యాయపోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు టీజేఆర్ సుధాకర్ బాబు మాట్లాడుతూ క్రాంతికుమార్ మరణాన్ని ఆత్మహత్యగా కాకుండా హత్యగా పరిగణిస్తున్నామని అన్నారు. దళితులపై దాడులు, వేధింపులు పెరుగుతున్నాయని ఆరోపిస్తూ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సీఐ నాగరాజుపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ ఎంపీ నందిగం సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రశ్నించే వారిపై కేసులు, వేధింపులు, దాడులు పెరిగాయని విమర్శించారు. క్రాంతికుమార్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు వైసీపీ అండగా ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలిగే పరిస్థితులు నెలకొన్నాయని ఆరోపించారు.మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ కృష్ణలంక పోలీస్ స్టేషన్ ఘటనలు రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. క్రాంతికుమా ర్ మృతి ఘటనపై పూర్తి స్థాయి విచారణ నిర్వహించి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ రాష్ట్రంలో అక్రమ కేసులు, పోలీసుల వేధింపులు పెరుగుతున్నాయని ఆరోపించారు. క్రాంతికుమార్ మృతికి బాధ్యులెవరో తేల్చి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి వైసీపీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఇటువంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని విమర్శించారు.

## ఘనంగా కామ్రేడ్ పూర్ణయ్య వర్ధంతి

**పామర్రు, జూన్ 20 ( మనం న్యూస్ ):** పామర్రు పట్టణ దివంగత కమ్యూనిస్ట్ నేత పూర్ణ య్య 21వ వర్ధంతివేడుక ను పామర్రు లోశనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్ణయ్య అందించిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు పేర్కొన్నారు. తొలుత పూర్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తాడిశెట్టి సాంబశివరావు పంచాయతీ సభ్యులు టి కుమార్ యూత్ నేతలు సతీష్ పూర్ణయ్య కుటుంబ సభ్యులు సౌమ్యప్రియ, పూర్ణిష్ నేతలు అంజిబాబు జస్వంత్ నాగ్, ఘాత్రిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ సమగ్ర సర్వేలో వేగం పెంచిన 26వ డివిజన్ బృందం

**విజయవాడ సెంట్రల్ జూన్ 20 ( మనం న్యూస్ )ః** సెంట్రల్ నియోజకవర్గంలో ఓటర్ సమగ్ర సర్వే (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వేగవంతం చేశారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బోండా ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు 26వ డివిజన్ కార్పొరేటర్ వల్లభనేని రాజేశ్వరి, డివిజన్ ఇన్చార్జి వల్లభనేని సతీష్ ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్వోలు), బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) శనివారం ఆరో రోజు సర్వే నిర్వహించారు.డివిజన్ పరిధిలోని 189 నుంచి 199 వరకు ఉన్న 10 పోలింగ్ బూత్లలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాలను ధ్రువీకరిస్తూ సమగ్ర పరిశీలన చేపట్టారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు.సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, ప్రజలకు అవగాహన కల్పించి సహకరించాలని నాయకులు కోరారు. ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పులులేకుండా రూపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.



# స్వచ్ఛతకు పోలీసుల‘ఆపరేషన్ క్లీన్ స్వీప్’లో భాగంగా స్టేషన్లు, కార్యాలయాల పరిశుభ్రత

**విజయవాడ తూర్పు జూన్ 20 (మనం న్యూస్)ః** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ‘స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర’ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా పోలీసులు శనివారం ‘ఆపరేషన్ క్లీన్ స్వీప్’ కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు, ఏసీపీ కార్యాలయాలు, డీసీపీ కార్యాలయాలు, స్పెషల్ బ్రాంచ్, సీసీఆర్బీ, ఏఆర్ కార్యాలయాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లు, క్వార్టర్స్ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి శుభ్రపరిచారు. రహదారులు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టడంతో పాటు గుంతల్లో మురుగునీరు నిల్వ లేకుండా



చూడాలని సిబ్బందికి సూచించారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రమైన పరిసరాల ద్వారా ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని అధికారులు అవగాహన కల్పించారు.ఇళ్లతో పాటు కార్యాలయ పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని పోలీసు అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులతో 47 కుటుంబాలకు ఊరట

### 14వ డివిజన్లో రూ.30 లక్షల ఆర్థిక సాయం పంపిణీ చేసిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

విజయవాడ తూర్పు , జూన్ 20 (మనం న్యూస్)ః పేదల వైద్య అవసరాలకు అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా కూటమి ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తోందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. శనివారం తూర్పు పరిధిలోని 14వ డివిజన్ దర్శిపేటలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.30 లక్షల విలువైన చెక్కులను 47 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు వైద్య ఖర్చుల భారం వల్ల ఇబ్బందులు పడకుండా సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తోందన్నారు. గత రెండు సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా రూ.5,200 కోట్లకు పైగా నిధులను సీఎంఆర్ఎఫ్ ద్వారా పంపిణీ చేసినట్లు తెలిపారు. తూర్పు నియోజకవర్గంలో కూడా నెలకు రెండుసార్లు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్నామని చెప్పారు.గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ వ్యవస్థ నిర్వీర్యమైందని, ప్రస్తుతం ప్రజలకు నేరుగా ఉపయోగపడే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఆరోగ్య సేవలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా వేలాది మంది పేదలకు చికిత్స అందుతోందన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు.రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.పార్టీ డివిజన్ అధ్యక్షుడు కర్ణ రమేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు వ్యక్తిగతంగా కూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముమ్మనేని ప్రసాద్, గరికపాటి బద్రి, కర్ణ కోటేశ్వరరావు, యడ్లపల్లి నాగరాజు, నందిపాటి దేవానంద్, పోతంశెట్టి నాగేశ్వరరావు, పడాల గంగాధర్, నూతి శ్రీను, గద్దె రమేష్, పడమట సతీష్చంద్ర తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అయోధ్య రామాలయ విరాళాల అవకతవకలపై న్యాయ విచారణ జరపాలి

### కొలనుకొండ శివాజీ



విజయవాడ సెంట్రల్ జూన్ 20 ( మనం న్యూస్)ః అయోధ్య రామాలయంలో హుండీ విరాళాలు, స్వామివారి ఆభరణాల నిర్వహణలో జరిగినట్లు వస్తున్న అవకతవకల ఆరోపణలపై సిట్టింగ్ న్యాయమూర్తితో విచారణ జరిపించాలని ఏపీసీసీ ఉపాధ్యక్షుడు, అడ్మినిస్ట్రేషన్ ఇన్ఛార్జ్ కొలనుకొండ శివాజీ డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.గత పదిహేను రోజులుగా అయోధ్య రామాలయ హుండీ విరాళాల వ్యవహారంలో అవకతవకలు జరిగినట్లు వార్తలు వెలువడటం హిందూ సమాజాన్ని కలవరపెడుతోందని పేర్కొన్నారు. రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్కు సంబంధించిన విరాళాల వ్యవహారంపై అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో సమగ్ర దర్యాప్తు అవసరమన్నారు. స్వామివారి ఆభరణాలు, బంగారు నిల్వలు, ఇతర విలువైన వస్తువుల నిర్వహణపై వస్తున్న ఆరోపణలను తేల్చేందుకు స్వతంత్ర విచారణ జరగాలని కోరారు.ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మూడు సభ్యుల సిట్తో పూర్తి నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వ్యవహారంలో ఎంతటి పెద్ద వ్యక్తులు ఉన్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో పటిష్ఠమైన ఆస్తుల భద్రతా వ్యవస్థను అయోధ్య రామాలయంలో అమలు చేయాలని సూచించారు.అయోధ్య రామమందిరం దేశవ్యాప్తంగా హిందువుల విశ్వాసానికి ప్రతీక అని, దాని పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని శివాజీ పేర్కొన్నారు. ఈ అంశంపై హిందూ మఠాలు, పీఠాధిపతులు, ధార్మిక సంస్థలు స్పందించి ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇవ్వాలని కోరారు. కేరళలోని అనంత పద్మనాభస్వామి ఆలయం, ఒడిశాలోని పూరీ జగన్నాథ ఆలయ ఆస్తుల విషయంలో సుప్రీంకోర్టు జోక్యం చేసుకున్న తరహాలో ఈ వ్యవహారాన్ని కూడా కోర్టు సుమోటోగా స్వీకరించి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కేసుతో సంబంధం ఉన్న వారందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ తరపున కోరారు.

# కృష్ణమ్మ తీరాన యోగానందం..

- విజయవంతంగా విద్యార్థుల థీమ్ యోగా
- యోగా విద్యార్థి జీవితంలో కొత్త వెలుగులు నింపుతుంది
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,జూన్,20,(మనం ప్రతినిధి)ః అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కృష్ణా నది తీరంలో బెరం పార్కులో ఇంటర్మీడియెట్ విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల థీమ్ యోగా కార్యక్రమం శనివారం ఉత్సాహభరిత, ఆహ్లాదకర వాతావరణంలో విజయవంతంగా జరిగింది. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని యోగా ఆసనాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ, యోగా విద్యార్థుల జీవితంలో సానుకూల మార్పులకు నాంది పలుకుతుందని అన్నారు. యోగా సాధన ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, మానసిక ప్రశాంతత పెంపొందుతాయని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి లక్ష్యాలను సాధించడానికి యోగా ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన భావితరాల నిర్మాణానికి యోగా పునాది వంటిదని, ప్రతి విద్యార్థి నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు. సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తోందని.. యోగాతో ఆనందమయ జీవితాన్ని సొంతం చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల ఆర్టిస్టిక్ యోగా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియెట్ విద్య అధికారి ప్రభాకర్, జూనియర్ కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.













